4 పేజీలు: 7 నయాపైసలు ANDRHA JANATHA HYDERABAD Regd No: H. 6[illegible]4

ఆంధ్రజనత

హైద్రాబాద్, బుధవారం 21-10-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 116

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్
20-11-59 తేదీన తిరుపతి నుండి శ్రీరంగం, కన్యాకుమారి వరకు 45 క్షేత్రములు దర్శించు
సంపూర్ణ దక్షిణదేశ యాత్ర
రెండు పూటలు బ్రాహ్మణ భోజనం, స్నాన దర్శనాదులకు కాగల గుర్రంబండి ఛార్జీలు, కూలీలు, వగైరాతో సహా రూ. 125/-లు మాత్రమే.
వివరములకు- కె. ఎస్. చౌదరి బి. ఏ.
తిరుపతి – చిత్తూరు జిల్లా.

ప్రెసిడెంట్
వెజటబుల్ హెరాయిల్, స్నో టాల్కంపౌడర్
బాలామంచిది
-సావిత్రి-
RATHOD TRADING CO., MADRAS.

తృతీయప్రణాళికాంతం నాటికి ఆహారంలో స్వయంపోషకత్వం

త్వరలోనే ప్లానింగ్ కమిషన్‌కు నందా ప్రతిపాదన

రాయపూర్, అక్టోబర్ 20

ఆహారం విషయంలో తృతీయ ప్రణాళికాంతం నాటికి భారత దేశం స్వయం పోషకత్వాన్ని సాధించేటట్టు చేయ గలగటానికి గాను ప్లానింగ్ కమిషన్ వారికి వివరంగా ఒక ప్రతిపాదన సమర్పించ బోతున్నానని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న రాత్రి ఇక్కడ విలేఖరులతో అన్నారు.

జాతీయ ప్రణాళికలు మూడు గడిచిన తర్వాత కూడా ఆహార ధాన్యాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవటం తప్పక పోతే అది చాలా విచారకరమైన విషయం అనీ, ప్లానింగ్ కమిషన్ సభ్యులు కూడా ఇదే అభిప్రాయాన్ని కలిగి ఉన్నారని విశ్వసిస్తున్నాననీ శ్రీ నందా అన్నారు.

"అవసరమైన కృషి జరిగినట్టైయితే తృతీయ ప్రణాళికాంతం నాటికి ఆహారం విషయంలో దేశం స్వయం పోషకత్వాన్ని సాధించ గలదని నా పూర్తి విశ్వాసం. తృతీయ ప్రణాళిక రచించేటప్పుడు ప్లానింగ్ కమిషన్ వారు ఈ సమస్యను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుంటారు. నిరుద్యోగ సమస్య విషయాన్ని కూడా వారు తప్పని సరిగా పరిశీలిస్తారు". అని అన్నారు శ్రీ నందా.

వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగాలు దొరికేటట్టుగా జీవ స్థాయిలో పారిశ్రామికీకరణ పథకాన్ని అవలంబించటం జరుగుతుందనీ, దానివల్ల ఉద్యోగావకాశాలు ఎక్కువ కావటమేగాక జాతీయోత్పత్తి కూడా బాగా పెరుగుతుందనీ శ్రీ నందా అన్నారు.

భిలాయ్ ఉక్కు టౌన్‌లో నిన్న రాత్రి విలేఖరులతో మాట్లాడుతున్న సందర్భంలో శ్రీ నందా పై విషయాలు వెల్లడించారు.

ఆఫ్రికా, ఆసియా రాజ్యాల ఆర్థిక సమావేశం రద్దు?

కొలంబో, అక్టోబర్ 20

వచ్చే జనవరిలో ఇక్కడ జరుగుతుందని నిశ్చయింప బడ్డ ఆసియా, ఆఫ్రికా దేశాల ఆర్థిక సమావేశం రద్దు కావచ్చని టైమ్స్ ఆఫ్ సిలన్ అనే పత్రిక ద్వారా తెలుస్తున్నది.

ఇండియా చైనాల మధ్య సరిహద్దు వివాదాలు, చైనా, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ల మధ్య ఉద్భవించిన విభేదాలు ఈ సమావేశాన్ని రద్దు చేయడానికి కారణాలని ఈ పత్రిక వివరించింది. అయితే ఈ వార్తను అధికార వర్గాలు గాని, దౌత్యవర్గాలు కాని ధృవపరచలేదు.

ఆసియా ఆఫ్రికా ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చెయ్యాలన్న లక్ష్యంతో సింహళ మాజీ ప్రధాని ఈ సమావేశానికి ఏర్పాట్లు చేశారు.

జపాన్ నుంచి మరింత ఋణం అవసరం

జపాన్ ఆర్థిక మంత్రికి శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

టోక్యో, అక్టోబర్ 19

భారత దేశంలో అభివృద్ధి ప్రణాళి[illegible] చేయడానికి యెన్ (జపాను వారిది) ఋణాన్ని అధికంగా ఇవ్వవలసిందని భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ జపాన్ ఆర్థిక మంత్రిని కోరినట్లు జపాన్ ఆర్థికశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

ప్రస్తుతం 18 వేల మిలియన్ల యెన్ (సుమారు 24 కోట్ల రూపాయలు) ఋణం ఇవ్వడానికి జపాన్ ప్రభుత్వం అంగీకరించింది. ప్రస్తుతం మంజూరైన ఋణం పూర్తిగా వినియోగించుకొనబడలేదని జపాన్ ఆర్థిక మంత్రి వెల్లడించగా విద్యుదుత్పాదక యంత్రాలు మొదలైన వాటి కొనుగోలుకు వచ్చే కొలది వెలలో ఈ అప్పు వినియోగించుకొనబడుతుందని శ్రీ మొరార్జీ అన్నట్లు తెలుస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ జపాన్ చక్రవర్తి హిరోహీతోతో రాజప్రాసాదంలో కలుసుకున్నారు. జపాన్ ప్రధాని నొబుసుకి కిషీ కూడా లాంఛనప్రాయంగా ఆయన భవనంలో శ్రీ మొరార్జీ కలుసుకున్నారు. జపాన్ అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి కూడా శ్రీ దేశాయ్ కలుసుకొని సంభాషణలు సాగించారు. జపాన్ విదేశాంగ మంత్రి అస్వస్థుడైన కారణంగా ఆయనతో మొరార్జీ చర్చల కార్యక్రమం నేడు రద్దు చేయబడింది. ఇంగ్లండులో కామన్వెల్తు ఆర్థిక సమావేశంలో శ్రీ మొరార్జీ పాల్గొని, లండన్‌లో అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశాలలో పాల్గొని 5 రోజుల పాటు పర్యటించడానికి శ్రీ మొరార్జీ గత శనివారం జపాన్ వచ్చారు.

ఇరిగేషన్ వనరుల వినియోగంలో మద్రాసు ముందంజ

మధుర, అక్టోబర్ 20

భారత దేశంలో కెల్లా నీటి వనరులన్నింటినీ సద్వినియోగం చేసుకొన్న రాష్ట్రం మద్రాసు అక్కడేనని కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథీ నిన్నటిదినం పెరియార్ వద్ద పార్లమెంట్ సభ్యులు, మంత్రుల సమావేశంలో అన్నారు.

రాష్ట్రంలో ఇరిగేషన్ వనరుల వినియోగం గూర్చి సమీక్షించటానికి గాను పై సమావేశం ఏర్పాటు చేయబడినది.

సింహళ మంత్రిణికి ఉద్వాసన

దేశంలో ఇటీవల జరిగిన సంఘటనలే కారణమని పరిశీలకుల అభిప్రాయం

కొలంబో, అక్టోబర్ 20

సింహళ ప్రధాని విజయానంద దహనాయకే స్థానిక పరిపాలన, గృహ నిర్మాణ శాఖల మంత్రిణి శ్రీమతి విమలా విజవర్ధనేను నేడు మంత్రి పదవిలో నుంచి తొలగించారు. తర్వాత పత్రికలపై సెన్సార్‌షిప్ కూడా తొలగించారు.

శ్రీమతి విమల తొలగింపుకు కారణాలేమి అధికారికంగా తెలపబడనప్పటికీ ఇటీవల పరిణామాలే అందుకు కారణాలని, ఆమె తొలగింపుకు రాజకీయాలతో సంబంధం లేదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇటీవలి వరకు శ్రీమతి విమల పార్లమెంటరీ కార్యదర్శిగా పని చేసిన శ్రీ ఎం. వి. డబ్ల్యు. మెడివాకే ఆ శాఖల మంత్రిగా నియమింప బడినారు.

సింహళంలో ఈనాటి వరకు మంత్రిగా నియమింప బడిన మహిళ ఈమె ఒక్కతే. శ్రీమతి విమల బండారనాయకే హత్య సందర్భంగా అరెస్టు చేయబడిన మపిటిగామ బుద్ధ రక్షిత థెరో ప్రధాన పూజారిగా ఉన్న కేలనీయలోని ప్రాచీన బౌద్ధ ఆలయం ప్రాచీన బౌద్ధత్వాన్ని పునరుద్ధరించాలని ఉద్యమం సాగించిన కుటుంబానికి చెందినది.

శ్రీమతి విమలను మంత్రి పదవిలో నుంచి తొలగించాలని గత వారంలో ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ ఎన్. ఎం. పెరేరా కోరారు. మంత్రివర్గ సభ్యులలో కూడా కొంత మంది ఆమె పదవిలో కొనసాగటం ఇబ్బందికరంగా ఉంటుందని అభిప్రాయపడినారు. ప్రజాభిప్రాయం కూడా ఆమెకు విరుద్ధంగా ఉన్నది.

ఈ రోజు ప్రభుత్వ పార్లమెంటరీ పార్టీ అత్యవసర సమావేశం జరిపి ఆమెను తొలగించాలన్న ప్రతిపాదనను ఆమోదించినది.

భూతర విదేశాంగ మంత్రికి క్యూబా ఆహ్వానం

హవానా, అక్టోబర్ 20

కొంత కాలం క్రిందట ఫిడెల్ కాస్ట్రో నిర్వహించిన విప్లవాన్ని స్వయంగా పరిశీలించే నిమిత్తం విదేశాంగ మంత్రులను పంప వలసిందిగా క్యూబా ప్రభుత్వం ఇండియా, మరి కొంత ఇతర ఆఫ్రికా, ఆసియా దేశాలను ఆహ్వానించింది.

ఇతర దేశాల పేర్లివి: అరబ్ రిపబ్లిక్, ఘనా, సౌదీ అరేబియా, మొరాక్కో, ట్యునీషియా, ఇండోనీషియా.

ఇదే కారణంతో ఆహ్వానించ బడిన యుగోస్లావియా విదేశాంగ మంత్రి శ్రీ కోకా పోపోవిక్ గత ఆదివారం నాడు ఇక్కడకు వచ్చారు.

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు చర్చలు

నేడే ఢిల్లీలో మూడవ సమావేశం ప్రారంభం

ఢాకా, అక్టోబర్ 20

ఇండియా, పాకిస్తాన్ తూర్పు సరిహద్దు సమస్యలపై చర్చ జరుపుతున్న ఉభయ దేశాల ప్రతినిధుల ఢాకా సమావేశం నేడు పూర్తయినది. ఈ సమావేశంలో సరిహద్దులపై ఉభయ దేశాల గస్తీ దళాలు పాటించవలసిన నిబంధనలు ఆమోదించబడినవి. ఉభయదేశాల ప్రతినిధులు తిరిగి రేపు న్యూఢిల్లీలో సమావేశమై చర్చలలో ఆఖరుదైన మూడవ ఘట్టాన్ని ప్రారంభిస్తారు.

ఈ రోజు సమావేశానంతరం లెఫ్టినెంట్ జనరల్ ఎస్. పి. పి. థోరట్ విలేఖరులతో ముచ్చటిస్తూ తూర్పు పాకిస్తాన్ సైనిక శాసనాధికారి మేజర్ జనరల్ ఉమ్రావు ఖాన్, ఆయన సహచరులతో సంభాషణలు జరపటం నిజంగా సంతోషకరంగా ఉన్నదన్నారు. అన్నదమ్ములు కలుసుకొన్నట్టుగానే సమావేశం జరిగిందని ఆయన అన్నారు. నిబంధనలు ఆమోదింప బడటానికి కారణం జనరల్ ఉమ్రావు స్నేహ వైఖరేనని అన్నారు.

రేపు ఢిల్లీలో ప్రారంభమయే చర్చలు అక్టోబర్ 22 వరకు సాగుతాయి.

అకోలా, అక్టోబర్ 20

అకోలా, కర్నూర్‌గాన్ స్టేషన్ల మధ్య కొత్తగా నిర్మించబడిన రైలు మార్గానికి వచ్చే డిసెంబర్ నెల మొదటి వారంలో ప్రారంభోత్సవం జరుగుతుంది.

సింహళ ప్రభుత్వానికి బి. బి. సి. క్షమాపణలు

లండన్, అక్టోబర్ 20

సింహళ ప్రధాని దహనాయకే మంత్రివర్గాన్ని గురించి అగౌరవకరమైన వ్యాఖ్యలు చేసినందుకు బి. బి. సి. రేడియో క్షమాపణలు తెల్పుకొన్నట్టు ఇక్కడి సింహళ హైకమిషన్ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు. ఆ లేఖ కొలంబోకు పంపబడినట్టు ఆయన చెప్పారు.

పంజాబ్ కాంగ్రెస్ ఎన్నికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

వాయిదా పడిన పంజాబ్ కాంగ్రెస్ సంఘాల ఎన్నికలు 10, 12 రోజులలో జరుగుతాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడు అన్నారు. ఈ రోజు నుంచి ప్రారంభం కావలసిన ఈ ఎన్నికలు వాయిదా వేయబడినట్టు నిన్ననే ప్రకటించారు.

తాజావార్తలు

అలహాబాద్, అక్టోబర్ 20

ఉత్తర రైల్వేలోని ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో ఉన్న బిద్నూపూర్ స్టేషన్‌లో కాన్పూర్–అలహాబాద్ ప్యాసింజర్ రైలు, బస్ గూడ్స్ బండితో ఢీకొనగా రెండు పెట్టెలు పూర్తిగా ధ్వంసమైనాయి. ఈ ప్రమాదం రాత్రి 8-10 గంటలకు సంభవించినది.

ఈ ప్రమాదంలో నల్గురు మరణించారు, అనేక మందికి గాయాలు తగిలినవి.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, అక్టోబర్ 20

నేటి ప్రారంభ ధర	32.30
నేటి ముగింపు ధర	

సమితిలో టిబెట్ సమస్య పట్ల ఇండియా వైఖరి

రాజాజీ విమర్శ

మద్రాసు, అక్టోబర్ 20

ఐక్యరాజ్యసమితిలో టిబెట్‌పై చర్చను లేవనెత్తటానికి జరుగుతున్న ప్రయత్నాల పట్ల ఇండియా అనుసరిస్తున్న వైఖరిని శ్రీ రాజగోపాలాచారి నేడు విమర్శించారు.

"ఇది దమననీతిని ప్రోత్సహించటం లాటిదే"నని ఆయన అన్నారు.

ఒక ప్రకటనలో రాజాజీ ఇలా అన్నారు: "శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ గారి తటస్థ విదేశాంగ విధానాన్ని, శాంతియుత పద్ధతులను సంపూర్ణంగా అంగీకరిస్తున్నప్పటికీ టిబెట్‌పై సమితిలో చర్చ లేవనెత్తటానికి జరుగుతున్న ప్రయత్నాల పట్ల ఇండియా అనుసరిస్తున్న విధానం నాకు అర్థం కాకుండా ఉన్నది. ఇది తటస్థ విధానాన్ని అతిక్రమించి, దమననీతిని ప్రోత్సహించటం అవుతుంది. అంతర్జాతీయ నేరాలను ఎదుర్కోటానికి యుద్ధాన్ని వదిలేయగా ఉన్న మరొక్కటే మార్గం ఆ విషయంపై ఐక్యరాజ్య సమితిలో చర్చ జరపటం.

"సమితిలోనిజమైన చైనాకు స్థానమివ్వకుండా దానిపై ఆరోపణలు చేసినందువల్ల అంతలాభం ఉండదనే విషయాన్ని అంగీకరిస్తాను. ఇండియా ప్రతినిధి ఈ ఆక్షేపణను లేవదీస్తే బాగుండేది. అలా కాకుండా టిబెట్ ప్రతిపాదనను ఆయన మొదటికే వ్యతిరేకించారు.

"అంటే దలైలామా ఇండియా వదిలి వెళ్ళిపోవాలని సూచనామాత్రంగా మనం చెబుతున్నామన్నమాట. ఇది ధర్మంకాదు. ఉత్తమ రాజకీయలక్షణం కాదు. ఇది భారత ప్రజల అభిప్రాయాలకు విరుద్ధం కూడా."

వరందరపల్లి కేసులో ముద్దాయిల విడుదల

త్రిచూర్, అక్టోబర్ 20

వరందరపల్లి కేసులో ముద్దాయిలైన 11 మందిని జిల్లా, సెషన్స్ జడ్జి శ్రీ టి. ఆర్. బాలకృష్ణఅయ్యర్ నేడు విడుదల చేశారు. వీరంతా కమ్యూనిస్టులో లేదా కమ్యూనిస్టు పార్టీఅభిమానులో అని చెప్పబడుతున్నది. వరందరపల్లిలో కమ్యూనిస్టు అభిమానులకు, కమ్యూనిస్టేతరులకు మధ్య ఘర్షణ జరిగి ఆర్గురు మరణించటం, అనేక మంది గాయపడటం జరిగింది.

ఈ కేసులో ముద్దాయీలను గాయపరచిన దుకు 18 మందిపై పెట్టబడిన కౌంటర్ కేసును కూడా జడ్జి త్రోసివేశారు

"సాక్ష్యం అంతటినీ కలిపి పరిశీలించాలి"

అహూజా హత్య కేసులో జ్యూరీకి సెషన్స్ జడ్జి వివరణ

బొంబాయి, అక్టోబర్ 20

అహూజా హత్య కేసులో ఈ రోజున ప్రాసిక్యూషన్ వాదం ముగిసిన తర్వాత జ్యూరీని ఉద్దేశించి మాట్లాడుతూ బొంబాయి సెషన్స్ జడ్జి ఈ కేసు పరిస్థితులు ఆధారంగా పరిష్కరించవలసినది గనుక సాక్ష్యం అంతటినీ కలిపి పరిశీలించాలని చెప్పారు.

ఈ కేసు ప్రజా దృష్టిని బాగా ఆకర్షించినది గనుక జ్యూరీల మనస్సులలో బయట విన్న మాటలు కాని, మరేమైనా కాని ఉన్నట్టయితే వాటిని పూర్తిగా తొలగించుకొని, ముద్దాయి హోదా మొదలగు విషయాలను విస్మరించి, కోర్టులో ఇవ్వబడిన సాక్ష్యాన్ని ఆధారంగా చేసుకొని న్యాయ బుద్ధితో తమ అభిప్రాయాన్ని ప్రకటించాలని జడ్జి కోరారు.

ప్రాసిక్యూషన్ వాదాన్ని క్లుప్తంగా వివరించి ఐ. పి. సి. 302 సెక్షన్ క్రింద హత్య అంటే ఏమిటో జ్యూరీలకు జడ్జి వివరించారు.

తర్వాత డిఫెన్స్ వాదాన్ని కూడా ఆయన వివరించారు.

పెనుగులాట జరిగిందన్న వాదం కమాండర్ కె. ఎం. నానావతి న్యాయవాదులను కలిసిన తర్వాత సృష్టించబడిందని, అంతకుముందు ఈ పెనుగులాట గురించి సూచనాప్రాయంగా నైనా ఏమీ తెల్పటం జరగలేదని చీఫ్ ప్రాసిక్యూటర్ నేడు అన్నారు.

ప్రేమ్ అహూజాను హత్య చేశాడన్న నేరానికి నానావతి విచారింపబడుతున్న విషయం పాఠకులకు విదితమే.

పెనుగులాట జరిగిందనే వాదం ఊహాకల్పిత మనటానికి నానావతి రివాల్వర్ దాచుకొని తీసుకు వెళ్ళిన కవరే నిదర్శనమని ప్రాసిక్యూటర్ అన్నారు. నిజంగా పెనుగులాట జరిగితే కవరు చినిగి పోవటమో, ముడతలు పడటమో జరగాలి. అదేం జరగ లేదు అని ఆయన అన్నారు.

ముద్దాయికి రివాల్వర్ ఇవ్వనట్టయితే, లేదా సిల్వియా నానావతి అహూజాను వదిలేయటానికి అంగీకరించినట్టయితే ఈ ఘోరం జరిగేదే కాదని

(మిగతా 4వ పేజీలో)

శ్రీ పి. వి. జి. రాజు కాంగ్రెస్‌లో చేరటం సంభవమా?

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైద్రాబాద్, అక్టోబర్ 20

సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షులు శ్రీ పి.వి.జి. రాజు కాంగ్రెస్‌లో చేరే సూచనలు నేడు ఆయన ప్రసంగించిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో చూచాయగా కనిపించినవి.

"కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న సోషలిస్టు పంథాకు సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ పూర్వం ఎన్నడూ లేనంత సన్నిహితంగా ఈనాడు ఉన్నది" అని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

అంటే మీరు కాంగ్రెస్‌లో చేరటం సంభవమని అనుకోవచ్చునా అని ప్రశ్నించగా శ్రీ రాజు "ప్రస్తుతానికి మట్టుకు నా కలాటి దేమీ కన్పించటం లేదు" అన్నారు. కాని కాంగ్రెస్ విధానాలను అర్థం చేసుకోవటానికి, వాటి మంచి చెడ్డలను గురించి పునరాలోచించటానికి ప్రయత్నించ వలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

భూ సంస్కరణలు మొదలగు అభ్యుదయకర సంస్కరణల విషయంలో ఎస్. డి. పి. కాంగ్రెస్‌ను సంపూర్ణంగా బలపరుస్తుందని ఆయన అన్నారు. ఎస్. డి. పి. ప్రతిపక్షంలో ఉన్నంత మాత్రాన ప్రతిపక్షాలను బలపరచాలనే దృక్పథంతో స్వతంత్ర పార్టీ అభిప్రాయాలను సమర్థించటం ఎంత మాత్రం జరగదని ఆయన అన్నారు.

సోషలిస్టులమని చెప్పుకొనే వారికన్న ఉత్తమ సోషలిస్టు

దేశంలోని ఇతర సోషలిస్టు లందరి కంటే సోషలిజానికి శ్రీ నెహ్రూ చేసిన సేవ ఎంతో హెచ్చని శ్రీ రాజు అన్నారు.

"సోషలిస్టు ఉద్యమానికి శ్రీ నెహ్రూ, లోహియా, జయ ప్రకాశ్ నారాయణ్, అశోక మెహతా ప్రభృతులు చేసిన సేవను విచక్షణ దృష్టితో పరిశీలించి చూస్తే, వారందరి కంటెనూ శ్రీ నెహ్రూయే సోషలిస్టు ఉద్యమానికి హెచ్చు సేవా, సహాయాలు చేసినట్లు తేలుతుంది. ఈ కొలతలో వారంతా ఆయన బుజాలక్రింది వారే. సోషలిస్టు ఆలోచనలో అందరికంటె శ్రీ నెహ్రూ ముందంజ వేసి నడుస్తున్నారు" అని అన్నారు శ్రీ పి. వి. జి రాజు.

పి. టి. ఐ. విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు:

భూ సంస్కరణలు, భూమి గరిష్ఠ ప్రమాణాల నిర్ణయం, సహకార సేద్యం లాంటి విషయాలలో శ్రీ నెహ్రూతో తమ పార్టీకి భిన్నాభిప్రాయాలు లేవన్న విషయం గుర్తు చేయగా శ్రీ నెహ్రూను గురించి శ్రీ రాజు ఇంకా ఇలా అన్నారు:

"సోషలిస్టు ఉద్యమ ప్రముఖ నాయకులలో శ్రీ నెహ్రూ ఒకరనేది వాస్తవిక విషయం. ఎప్పటికప్పుడు సోషలిస్టు సూత్రాలను, లక్ష్యాలను శ్రీ నెహ్రూ వెలిబుచ్చుతూ వచ్చారు. కాని సోషలిస్టు వర్గాలలో మాత్రం నెహ్రూయెడ వ్యక్తిగత ద్వేషం నానాటికీ పెరిగి పోయింది."

సోషలిజాన్ని గురించిన కాంగ్రెస్ నిర్వచనం వల్ల సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ కాంగ్రెస్‌కు చాలా దగ్గరగా వుంది. భూ సంస్కరణలు, సహకార సేద్యం లాంటి విషయాలలో కాంగ్రెస్‌ను శాసన సభల్లో తమ పార్టీ బలపరుస్తుందని కూడా శ్రీ రాజు అన్నారు.

కాంగ్రెస్ యొక్క సోషలిస్టు స్వభా

(మిగతా 4 వ పేజీలో)

బెర్లిన్‌లో భారతీయుని నిరాహారదీక్ష

వచ్చే శనివారం విరమణ

బెర్లిన్, అక్టోబర్ 20

బెర్లిన్ స్వాతంత్ర్యం కోసం గత మూడు వారాలుగా నిరాహార దీక్ష సాగిస్తున్న భారతీయ ఇంజనీర్ శ్రీ తాపేశ్వర్ నాథ్ జుట్షీ వచ్చే శనివారం నాడు దీక్ష విరమిస్తారు. ఆయన దీక్ష సాగిస్తున్న గుడారానికి పైట ఒక పోస్టర్‌పై ఈ విషయం రాయబడినది. దీక్ష విరమిస్తున్న సందర్భంలో బెర్లిన్ ప్రజలందర్నీ ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తాడట.

సికింద్రాబాద్ నుంచి యూనివర్శిటీకి బస్సులు నడపాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబర్ 20

ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలోని ఆరుకళాశాల లవిద్యార్థి సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఈ రోజు సాయంకాలం సైన్స్ కాలేజీలో సమావేశమై సికింద్రాబాద్ నుంచి యూనివర్శిటీ కాంపస్‌కు బస్సులు నడపాలని యూనివర్శిటీ అధికారులను కోరుతూ ఒక తీర్మానం చేశారు. వైస్ ఛాన్సెలర్‌కు విద్యార్థుల ఇబ్బందుల గురించి ఒక మెమొరాండం సమర్పించటానికి కూడా నిర్ణయించారు.

నిజాం ధర్మకర్తృత్వ నిధి రిట్ పిటిషన్ త్రోసివేత

హైద్రాబాద్, అక్టోబర్ 20

నిజాం ధర్మకర్తృత్వ నిధి లెక్కలు, రికార్డులు పరిశీలనార్థం సమర్పించాలని నిధి కార్యదర్శిని, ధర్మకర్తలను ఆదేశిస్తూ గత మార్చి నెలలో ధర్మాదాయ శాఖ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కాని, ధర్మాదాయ శాఖ డైరెక్టర్ కాని ముందు చర్యలేవీ తైకొన కుండా నిరోధించాలని కోరుతూ నిధి ధర్మకర్తలు పెట్టుకొన్న రిట్ పిటిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు నేడు త్రోసివేసినది. ప్రత్యర్థులకు పిటిషనర్లు ఖర్చులు కూడా ఇచ్చుకోవాలని కోర్టు ఆదేశించినది.

ఈ ధర్మకర్తృత్వ నిధిని ఎండోమెంట్స్ బుక్‌లో రిజిస్టర్ చేయించాలని డైరెక్టర్ మొదట ఉత్తర్వు జారీ చేశారు. ఆ తర్వాత పై ఉత్తర్వు జారీ చేశారు.

దానికి వ్యతిరేకంగా పిటిషనర్లు పెట్టుకొన్న రిట్ పిటిషన్‌ను త్రోసివేస్తూ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎం. ఎ. అన్సారీతో కూడుకొన్న డివిజన్ బెంచి నిధిని ఎండోమెంట్స్ బుక్‌లో రిజిస్టర్ చేయాలని, లెక్కల పుస్తకాలను పరిశీలనార్థం పంపాలని కోరే అధికారం డైరెక్టర్‌కు ఉన్నదని, దాని గురించి పిటిషనర్లు ఫిర్యాదు చేయజాలరని అన్నారు.

ఐదు కోట్లకు మించిన నిధులు కల ఈ నైజాం ధర్మకర్తృత్వనిధికి మాజీ దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్, భారతాధ్యక్షుని మాజీ కార్యదర్శి శ్రీ సావన్‌లాల్ ధర్మకర్తలు.

లెక్కల పుస్తకాలను జప్తు చేయాలన్న భాగం మాత్రమే ఆక్షేపించటానికి వీలుగా ఉన్నదని, బలవంతంగా నిధి రికార్డులను స్వాధీన పరచుకొనే అధికారం ధర్మాదాయ శాఖకు లేదని తమ అభిప్రాయమని న్యాయమూర్తులు ప్రకటించారు. నిధిలో నుంచి ఎలాటి పంపిణీలు చేయరాదని నిషేధిస్తూ ఆ ఉత్తర్వులో ఉన్న ఆదేశం ప్రస్తుత పరిస్థితిలో సమంజసం కాదని, అయితే అవసరం వచ్చినప్పుడు అలాటి నిషేధాజ్ఞను జారీ చేసే అధికారం శాఖకు లేదని తమ అభిప్రాయం కాదని న్యాయమూర్తులు అన్నారు.

పిటిషనర్లు లేవనెత్తిన ఇతర ఆక్షేపణలన్నీ త్రోసివేశారు.

కెన్యాటా నిర్బంధం పట్ల కెన్యా ప్రజల నిరసన

నైరోబీ, అక్టోబర్ 19

కెన్యా నాయకుడు జోమో కెన్యాటాను ఇంకా నిర్బంధంలో ఉంచినందుకు నిరసనగా ఏర్పాటు చేయబడిన ఊరేగింపును కెన్యా ప్రభుత్వం నిషేధించింది.

ఈ ఊరేగింపును ఏర్పాటుచేసిన కెన్యా స్వతంత్ర పక్షం అధ్యక్షుడు టాంబోయా, కెన్యా శాసన సభలోని 8 మంది ఆఫ్రికన్ ప్రతినిధులపైన కోర్టులో కేసులు పెట్టబడినాయి. మూడు నెలల వరకు శాంతికి భంగం కలిగే కార్యక్రమాలలో పాల్గొనమని వీరు పూచీ కత్తులు ఇవ్వాలని కూడా ప్రభుత్వం కోర్టులో అర్థించింది. ఏ నిర్ణయం చెయ్యకుండా కోర్టు వాయిదా పడింది.

రేపు ఉదయం వీరంతా ఊరేగింపుగా కెన్యా గవర్నర్ భవనానికి వెళ్ళి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించాలని నిశ్చయించుకున్నారు.

ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు.
ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజన్సీలు కలవు.
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికిందరాబాద్ బ్రాంచ్: 772-148, హిస్సామ్‌గంజ్ రోడ్, పాత పోలీస్ స్టేషన్ ఎదుట.

దీపావళి కొరకు
వివిధ రకాలైన చేనేత చీరలు సరి క్రొత్త డిజైన్లలో
ఇప్పుడే వచ్చింది
రూపాయకు 9 నయాపైసలు రిబేటు ఇవ్వబడును
హ్యాండ్లూం హౌస్
కోఠి, సుల్తాన్ బజార్, హైద్రాబాద్
(A.C.A.)

వికారినామ సంవత్సరం
బుధవారం, అక్టోబర్ 21, 1959
ఆశ్వయుజ బహుళ పంచమి
పంచమి తె॥ 5-10
రోహిణి ఉ॥ 7-37
వర్జ్యం మ॥ 1-49 మొ॥ 3-35 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

బుధవారం, అక్టోబర్ 21, 1959

సమగ్ర పథకం అవసరం

"ప్రమాదం లేదు, పరిస్థితి బాగానే ఉన్నది" అని ప్రజలలో విశ్వాసం ఏర్పడినట్లయితే, ఆహార పరిస్థితి చక్కబడగలదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ విశ్వాసం. ఆహార ధాన్యాలు పుష్కలంగా లభించటం, లభించక పోవటం, ఆహార ధరలు పెరగటం, పడిపోవటం—ఈ ధోరణులు కొంతవరకు దేశంలో వ్యాపించిన అభిప్రాయంపై ఆధారపడి ఉంటాయన్నది నిజమే. కాని ఏదో మాయాజాలం చేసి కొరతను పోగొట్ట గలమని భావించటం అనేది ప్రజల్లో అట్టి విశ్వాసాన్ని కలిగించ గలమని ఆశించటం పొరపాటు. ఈ విషయంలో మాటల గారడీలు ఎంత మాత్రం పని చెయ్యవు. ఆహారం విషయాలలో ప్రస్తుతం క్లిష్ట పరిస్థితి ఏర్పడి ఉన్నదని అంగీకరించక తప్పదు. ఇంకా వివరంగా చెప్పాలంటే, దేశంలో ఉత్పత్తి అయి,అందుబాటులో ఆహార ధాన్యాలను సరసమైన ధరలకు వివిధ ప్రాంతాల ప్రజలకు అందజేయటం ఎలాగన్నదే సమస్య. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వ జోక్యం అనివార్యం. స్వయం సమృద్ధిని సాధించే వరకు ఏదో ఒక రూపంలో ప్రభుత్వం కంట్రోళ్ళను అమలు పరచక తప్పదు. ఆహార మండలాలను విస్తృత పరచటం వల్ల గాని, కొత్త మండలాలను సృష్టించటం వల్ల గాని నిర్బంధాలను తొలగించ గల పరిస్థితి ఏర్పడు తుందనుకోవటం వట్టి భ్రమ.

అయితే, కంట్రోళ్లు శాశ్వతంగా ఉండాలని ఎవరూ కోరటం లేదు. వీటి వల్ల అందరికీ చికాకే. ఎల్లకాలం కంట్రోళ్లపై ఆధార పడటం కంటే ఆహార సమస్య శాశ్వత పరిష్కారానికి తీవ్రంగా కృషి చెయ్యటం అవసరం. స్వయం సమృద్ధిని సాధించనంత వరకు ఆహార సమస్య దేశాన్ని పీడిస్తూనే ఉంటుందని శ్రీ పాటిల్ అన్నారు. నిజమే. దురదృష్ట వశాత్తు, గత 10, 15 సంవత్సరాల నుంచి ఉత్పత్తిని పెంచటానికి తీవ్ర కృషి జరుపుతున్నప్పటికీ, ఇంతవరకు దేశం ఆహార విషయంలో స్వయం పోషకత్వాన్ని సాధించ లేక పోయింది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే, ఈ సమస్యను పరిమిత దృష్టితో కాకుండా, అన్ని కోణాల నుంచి పరిశీలించి, సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించి, సర్వతోముఖంగా కృషి చెయ్యటం అత్యవసరం.

ఆహార విషయంలో దేశం స్వయం సమృద్ధిని సాధించాలంటే అసలు ముందుగా ఇప్పుడు, ఇక ముందు అద్యతన భావిలోను ఏయే రకం ఆహారం ఎంతెంత అవసరమో తెల్సుకోవాలి. సరియైన అంచనాలు తయారు చెయ్యాలి. ప్రజలు ఆహార అలవాట్లను మార్చుకోవాలని కోరటంలో అర్థం లేదు. ఆహార అలవాట్లు సాధారణంగా మారవు. పైగా ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానంలో ప్రజల ఆహార అలవాట్లకు అనుగుణ్యంగా అధికాహారోత్పత్తి కార్యక్రమాన్ని రూపొందించటం అసాధ్యం కాదు; దానిని అమలు పరచటం అంత కంటే అసాధ్యం కాదు. సమగ్రమైన దృష్టితో సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించి, దానిని దృఢంగా అమలు పరచక పోవటం వల్లనే దేశం నేడు దుస్థితిలో ఉన్నది. మన దేశంలో ఆహారోత్పత్తిని పెంచటానికి ఫోర్డు ఫౌండేషన్ బృందం వారు చేసిన సిఫార్సులను అమలు జరపటానికి ఉద్దేశించ బడిన ఒక సమగ్ర కార్యక్రమాన్ని గురించి కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ వారు ఆలోచిస్తున్నట్టు ఇటీవల ఒక వార్త వచ్చినది. ఇది శుభ సూచకం: ఆహారంలో స్వయం సమృద్ధిని సాధించటానికి ముఖ్యంగా జరగ వలసిన పనులు మూడు. (1) సేద్యయోగ్యమైన భూమి నంతనీ సేద్యం క్రిందకు తీసుకొని రావటం; (2) వ్యవసాయోత్పత్తి పెరగటానికి అవసరమైన ఆధునిక విజ్ఞానం గ్రామీణ ప్రాంతాలకు ప్రసరించి, దాని వల్ల రైతాంగం లాభం పొందేటట్లు చూడట; (3) ఉత్పత్తిని వృద్ధి చెయ్యటానికి కావలసిన సాధన సామగ్రిని సమకూర్చు కొనటంలోను, పండించిన ధాన్యాన్ని గిట్టుబాటైన విధంగా అమ్ముకొనటంలోను ప్రభుత్వ పరంగా కాని, ప్రజా సంస్థల పరంగా గాని రైతుకు తగిన చేయూత లభించటం. ఈ మూడింటిని సాధించాలంటే ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధుల సహాయం, విద్యావంతుల సహకారం లభించాలి. విద్యావంతులంతా ప్రభుత్వోద్యోగాల్లో చేరితే, దేశం పురోభివృద్ధి గాంచటం కష్టం.

శ్రీ ఎస్. కె. పాటిల్ అమెరికా యాత్ర వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వచ్చే 27 వ తేదీన రోమ్ నగరంలో అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ సమావేశంలో పాల్గొనటానికి వెడతారు.

శ్రీ పాటిల్ అమెరికా పర్యటనను ప్రస్తుతానికి వాయిదా వేసుకొన్నారు. అయితే బ్రిటన్ వెళ్ళి ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

తిరిగి ఆయన నవంబర్ 10 వ తేదీన స్వదేశానికి వస్తారు.

రాష్ట్ర శాసన సభ అంచనాల సంఘం
నాగార్జున సాగర్ ప్రాజెక్టు కార్యక్రమాల పరిశీలన

విజయపురి, అక్టోబర్ 18

ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ అంచనాల సంఘం సభ్యులు గత 14,15,16 తేదీలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఇక్కడకు రోజు వచ్చిపోయే అసంఖ్యాక యాత్రికుల సౌకర్యార్థం రవాణా సదుపాయాలు, విశ్రాంతి భవనాలు పెంచు చేయాలని సూచించారు. ప్రాజెక్టుకు దిగువ ఏడు మైళ్ళ దూరంలో వున్న ఎత్తి పోతల జల పాతాన్ని, ఎగువ ఏడు మైళ్లు దూరంలో వున్న నాగార్జున కొండను కమిటీ సభ్యులు చూచి వచ్చారు. ఎత్తి పోతలను కూడా ఒక విహార కేంద్రంగా అభివృద్ధి చేయటం మంచిదని వారు సూచించారు.

1964 మార్చిలోగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి చేయడానికై ఎక్కువ డబ్బు మంజూరు చేసేందుకు వారు సుముఖత్వం వెలిబుచ్చారు.

ధ్వని-ప్రతిధ్వని

జిల్లా విలేఖర్ల అవస్థ

జిల్లాలలో విలేఖరులకు తగిన సౌకర్యాలు లభించటం లేదని అప్పుడప్పుడు ఫిర్యాదులు వస్తూనే ఉన్నవి. జిల్లా విలేఖరులను అధికారులు చిన్న చూపు చూడటం అన్నది చాలా కాలం నుంచి సాగుతూ వస్తున్నది. పబ్లిసిటీ అసిస్టెంట్ల నియామకం జరిగిన తర్వాత పరిస్థితి మరీ అధ్వాన్నమైనది. పబ్లిసిటీ అసిస్టెంట్లు కలెక్టర్ల భజనలవలె పని చేస్తున్నారు కనుక (ఇది వారితప్పు కాదు) ఇక విలేఖరుల అవసరం తీరినట్లు కలెక్టర్లు, తదితర ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇటీవల ఒకానొక జిల్లాలో ఒకానొక బ్లాకుకు సంబంధించిన విషయాలను ఆ జిల్లా పబ్లిసిటీ అసిస్టెంట్ సదరుజిల్లా ప్లానింగ్ ఆఫీసర్ వెల్లడించినట్లుగా ఒక వార్త పంపాడు. ఇది జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌కు పబ్లిసిటీ ఇవ్వటం తప్ప వేరొకటి కాదు. అతని ప్రసక్తి లేకుండా అసలు విషయాన్ని మామూలు వార్తగా పత్రికలకు పంపటంలో ఏమీ ప్రమాదం లేదు. కాని జరుగుతున్న తతంగం ఇది.

నాకు ఆశ్చర్యం కలిగించిన మరొక విషయం ఏమిటంటే వరంగల్‌కు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వచ్చిన రోజున అక్కడ విమానాశ్రయం వద్దగాని, వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవ సభలో గాని స్థానిక విలేఖరులు కనిపించలేదు. ఆ విషయమై దర్యాప్తు చేయగా, స్థానిక విలేఖరులకు (హిందూ తప్పించి) ఆహ్వానాలు అందలేదని తెలిసింది. ఇది ఘోరమైన విషయమే. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రాముఖ్యం వహించిన పట్టణాలలో వరంగల్ ఒకటి. తెలంగాణాలో హైద్రాబాద్ తర్వాత చెప్పుకోదగిన నగరం ఓరుగల్లే ననటం నిర్వివాదాంశం. వరంగల్‌లో రాష్ట్రంలోని ప్రముఖ పత్రికలన్నిటికీ విలేఖరులు ఉన్నారు. ఇంతేగాక, వరంగల్‌లోనే కొన్ని వార పత్రికలు వెలువడుతున్నవి. ఈ విలేఖరులకు, ఈ పత్రికలకు నెహ్రూగారి కార్యక్రమాలలో పాల్గొనటానికి ఆహ్వానాలు ఎందుకు పంపలేదో అర్థం కావటంలేదు. సమాచార శాఖా మాత్యులు ఈ విషయమై విచారణ జరిపి, వార్తా సేకరణలో జిల్లా విలేఖరులకు తగు సౌకర్యాలు లభించేటట్లు చూడగలరని ఆశిస్తున్నాను.

* * *

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ మాస్కో యాత్ర ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చారు. మహమ్మదీయులకు మక్కా ఎటువంటిదో, భారత కమ్యూనిస్టులకు మాస్కో అటువంటిది. మాస్కో వెళ్లి రావటమంటే జన్మ తరించినట్లే. గత పదేళ్ళ నుంచి పెకింగ్ కూడా ఒక పెద్ద పుణ్యక్షేత్రంగా తయారైనది. శ్రీ అజయ ఘోష్ ముందర పెకింగ్ దర్శించుకొని, తర్వాత మాస్కో వెళ్ళారు.

పెకింగ్ నుంచి రాగానే శ్రీ అజయఘోష్‌ను పత్రికా విలేఖరులు చుట్టు ముట్టారు. విలేఖరులు వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, తాను కేవలం వైద్యం కోసమే మాస్కో వెళ్ళానని శ్రీ అజయ ఘోష్ అన్నారట. వైద్యం పేరు చెప్పి భారత కమ్యూనిస్టు నాయకులు మాస్కో వెళ్ళటం ఇది మొదటి సారి కాదు. ఇండియాలో వైద్యులు లేరనా? ఇక్కడ మందులు లేవా? లేక మాస్కో మందులు కాని భారత కమ్యూనిస్టులకు పని చెయ్యవా? రోగ చికిత్సలో వైద్యుడు, మందులు కంటె రోగికి ఎవరి మీద విశ్వాసం ఉన్నదనే విషయానికి ప్రాధాన్యం ఎక్కువ. శ్రీ అజయఘోష్, పుచ్చలపల్లి సుందరయ్య గార్లకు మాస్కో మందులు బాగా పని చెయ్యటానికి ముఖ్య కారణం ఇదే.

మామూలు రోగాలమాట ఎలా ఉన్నప్పటికీ, రాజకీయంగా జబ్బు చేసినప్పుడల్లా భారత కమ్యూనిస్టు నాయకులు మాస్కో వెళ్లటం కద్దు. రోగాలకు చికిత్స పొందటమే కాకుండా, బలానికి ఔషధాలు సేవించి రావటం వారికి పరిపాటి. శ్రీ అజయ ఘోష్ వైద్యంకోసం మాస్కో వెళ్లారనటం ముమ్మాటికీ నిజమే. ఎటొచ్చీ వైద్యం మామూలు వైద్యంకాదు. అది రాజకీయ వైద్యం.

భారత కమ్యూనిస్టు నాయకులు ఇప్పుడు జబ్బు స్థితిలో ఉన్నారని అందరికీ తెలుసు. ఈ జబ్బుకు కారణం వైనా దురాక్రమణ. వైనాను ఖండించటానికి మనసొప్పదు, ఖండించకపోతే దేశంలో మాట దక్కదు-ఇదీవారి అవస్థ. రంకు మొగుడుపై అసలు మొగుడు అభియోగం తేస్తే శ్రీ ఎంత బాధపడుతుందో, భారత కమ్యూనిస్టులు ఇప్పుడు అంత అవస్థ పడుతున్నారు. అయితే ఇది కొత్త వ్యాధికాదు. నిజానికి ఇది దీర్ఘ వ్యాధి. ఎప్పుడూ ఉన్న వ్యాధే. అవత్యం వల్ల మళ్ళీ ప్రకోపించింది, అంతే! మాస్కో డాక్టర్లు ఈ వ్యాధిని కనిపెట్టారో లేదో తెలియదు. కాని మనకు తెలసు ఈ వ్యాధి ఏమిటో. దానికి ఒక పేరు కూడా పెట్టారు. 'విదేశభక్తి' అనేదే ఆ జబ్బు ఇది కేవలం మానసిక వ్యాధి. మానసిక వ్యాధికి ముందులేదు. ఈ వ్యాధి ప్రకోపించటం వల్ల భారత కమ్యూనిస్టులకు మాస్ మోహన్ రేఖ కనిపించటం లేదు.

—"కూచిమంచి"

లంబాడీల సంక్షేమానికి ప్రభుత్వ కృషి
సీరేపల్లిలో కాలనీకి ప్రారంభోత్సవం

దేవరకొండ, అక్టోబర్ 19

సాంఘిక సంక్షేమశాఖ కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఇక్కడకు పది మైళ్ళ దూరంలోవున్న సీరేపల్లి గ్రామంలో నిర్మించిన లంబాడీ కాలనీకి ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

విముక్తజాతుల కాలనైజేషన్ స్కీము క్రింద యిక్కడ 25 మంది లంబాడీ కుటుంబాలకు ఇండ్లు కట్టించారు.

ప్రభుత్వం యిచ్చిన ఆర్థిక సహాయం కల్గిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటు, కష్టపడి పని చేసి జీవిత స్థాయిని పెంపొందించుకోవాలని లంబాడీలకు శ్రీ సంజీవయ్య ఉద్బోధించారు. గ్రామాన్ని, గృహాలను పరిశుభ్రంగా వుంచుకుంటూ, పిల్లలను పాఠశాలలకు పంపుకుంటూ,ముందు తరాలవారికైనా సాంఘిక గౌరవ ప్రపత్తులు చేకూర్చుకోవాలని లంబాడీలకు వారు హితబోధ చేశారు.

అయిదు వందల మంది లంబాడీలు లంబాడా సర్పంచి శ్రీ ఘనీరాం నాయకత్వాన మంత్రిగారికి రెడు రేగి, పూలమాల వేసి, ఊరేగింపుతో, సభా ప్రదేశానికి తీసుకువచ్చారు. సభకు నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి.యస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

మూడేండ్లలో 40 వేలు ఖర్చుతో 75 మంది లంబాడీ కుటుంబాలకు గృహ వసతి కల్గించ బడుతుందని, అందులో ఈ ఏటికి 25 మందికి ఇండ్లు కట్టించి, ఒక్కొక్క కుటుంబానికి ఒక జత ఎద్దులు యిచ్చామని నల్గొండ స్పెషల్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ పెంటయ్య స్థానిక లంబాడీ అభివృద్ధి స్కీమును వివరించారు. వీరందరకూ ఇనపనాగళ్లు, మంచి రకం విత్తనాలు యిచ్చారు. కాలనీలో ఒక మంచినీటి బావి త్రవ్వించారు. రెండోది త్రవ్విస్తున్నారు. కాలనీలో ఒక రేడియో సెట్టు పెట్టారు. ఎనుబాల్ధ సాధక సహకార సంఘముక ఏర్పరచారు. ఈ సొసైటికి సాంఘిక సంక్షేమ శాఖ వారు 25 వేలు సబ్సిడీ యిచ్చారు.

కాలనీ నిర్మాణంలో శ్రమదానం చేసిన లంబాడీలకు బట్టలు పంచినారు లంబాడీ కుటుంబాల వారికి గృహ స్వామ్య సనదు లిచ్చారు శ్రీ సంజీవయ్య.

భోపాల్, అక్టోబర్ 19

చోలా వద్ద రైల్వే సిబ్బంది కాలనీలో ఆరుగురు సాయుధులైన బందిపోట్లు దాడి చేసి, కాల్పులు జరిపిన ఫలితంగా ఒక కార్మికుడు మరణించాడు, మరిద్దరు గాయపడ్డారు.

నిరాయుధీకరణ ప్రతిపాదనల పట్ల బ్రిటన్ వైఖరి

న్యూయార్క్, అక్టోబర్ 20

నిరాయుధీకరణ సమస్యపై రష్యా వైఖరి, పాశ్చాత్య రాజ్యాల వైఖరి చాలావరకు ఒకే విధంగా ఉన్నాయనీ, ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో రష్యా ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనలలో ఆశావహమైన సూచనలు ఉన్నాయని బ్రిటిష్ ప్రతినిధి డేవిడ్ గోరీ నేడిక్కడ వెల్లడించారు.

ఈ సమస్యపై బ్రిటన్ చేసిన సూచనలను కూడా ఆయన ప్రస్తావించారు. ప్రారంభంలోనే అయుధాలను పూర్తిగా నిషేధించాలన్న సూచన ఆచరణ సాధ్యంకాదనీ, ఈ నిషేధం క్రమంగా జరగాలనీ ఆయన అన్నారు.

సాంప్రదాయకమైన ఆయుధాలకు స్వస్తి చెప్పడం, సైనిక బలాలను తగ్గించడం, విదేశాలలోని సైనిక స్థావరాలను రద్దు చెయ్యడం మొదలైన కార్యక్రమాలను ప్రస్తావించకుండా అణ్వాయుధాలను నిషేధించాలని కృశ్చేవ్ చేసిన సూచన తనకు ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు.

నిర్మాణాత్మక దృష్టితో రష్యా నిరాయుధీకరణ ప్రతిపాదనల సవివరంగా పరిశీలించడానికి పాశ్చాత్య రాజ్యాలు సిద్ధాంగా ఉన్నాయని ఆయన అన్నారు

మద్రాసు అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక
కాంగ్రెస్ ఘన విజయం

మద్రాసు, అక్టోబర్ 20

మద్రాసుఅసెంబ్లీ సభ్యత్వానికి ఖాళీ అయిన నియోజక వర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం పొందినట్టు ఇక్కడ తమిళనాడ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె రాజారామ్‌కు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కాంగ్రెస్ అభ్యర్థికి ద్రవిడకజగం అభ్యర్థిపై 12,824 ఓట్ల మెజారిటీ వచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ లాంగెల్‌పై రష్యా ఆరోపణలు
అమెరికా విదేశాంగ శాఖ ఖండన

వాషింగ్టన్, అక్టోబర్ 19

మాస్కోలోని అమెరికా రాయబారి కార్యాలయంలోని ప్రధాన భద్రతాధికారి రసెల్ లాంగెల్‌ని రష్యా నుంచి బహిష్కరించిన సందర్భంలో ఆయనపై రష్యన్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను అమెరికా ప్రభుత్వం ఖండించింది. ఆయనపట్ల రష్యన్ ప్రభుత్వం అమర్యాదకరంగా ప్రవర్తించినందుకు నిరసన తెల్పింది.

గత శుక్రవారం తనను సోవియట్ అధికారులు నిర్బంధించారనీ, సోవియట్ గూఢచారిగా తనను మార్చడానికి భయపెట్టారనీ, లంచం ఇస్తామని ఆశ చూపించారనీ లాంగెల్ అంటున్నారు.

రష్యా ఆరోపణలు

మాస్కో, అక్టోబర్ 19

మాస్కోలోని అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగి రసెల్ లాంగెల్ గూఢచారి చర్యలలో పాల్గొన్నాడనీ, మాస్కోలోని ఆయన చర్యలు దౌత్యోద్యోగి బాధ్యతలకు, హోదాకు భంగకరంగా ఉన్నాయి గనుక మాస్కో నుంచి బహిష్కరిస్తూ రష్యన్ విదేశాంగ శాఖ ప్రకటించిందనీ టాస్ వార్తా సంస్థ నేడొక ప్రకటన చేసింది.

ఈ నెల 16వ తేదీని రష్యాలో ఉన్న ఒక అమెరికన్ ఏజంటుతో లాంగెల్ సంభాషణలు జరిపాడనీ, గూఢచారి చర్యలను కొనసాగించడానికి అతనికి సూచనలు అందజేసి పెచ్చు మొత్తం డబ్బును కూడా అందించాడనీ రష్యన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. వీరిద్దరూ సమాలోచనలు జరుపుతున్న సమయంలో వీరిని రష్యన్ అధికారులు నిర్బంధించారనీ, లాంగెల్ దౌత్య ప్రతినిధి సౌకర్యాలను దుర్వినియోగ పరచాడనీ విదేశాంగశాఖ అమెరికా ప్రభుత్వ దృష్టికి తెచ్చింది.

లాంగెల్‌ను రష్యా నుంచి బహిష్కరిస్తూ రష్యా ప్రభుత్వం ఉత్తర్వు చేసినందువల్ల ఆయన కుటుంబంగా మాస్కో నుంచి బయలు దేరి వెళ్ళిపోయాడు.

రష్యా తన ఉద్యోగిని బహిష్కరించినందువల్ల తాము కూడా వాషింగ్టన్‌లోని ఒక రష్యన్ ఉద్యోగిని బహిష్కరించాలని అభిప్రాయ పడుతున్నారా అని ఒక విలేఖరి వాషింగ్టన్‌లో నేడు అడిగిన ప్రశ్నకు వైట్ హౌస్ వ్యాఖ్యాత లింకన్ వైట్ జవాబివ్వడానికి నిరాకరించారు.

విమాన ప్రమాదం

ఎవరెట్ వాషింగ్టన్, అక్టోబర్ 19

తూర్పు వాషింగ్టన్‌కు మైలుదూరంలో బోయింగ్ 707 జెట్ విమానం ముక్కటి కూలిపోయిన ఫలితంగా నలుగురు మరణించారు.

ప్రజాస్వామ్య విజయానికి సమైక్య కృషి
కేరళ కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీమతి సుచేతా ప్రబోధం

ఎర్నాకులం, అక్టోబర్ 20

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఎలాంటి అరమరలు లేకుండా, వారు ఏ పార్టీ వారనే విచక్షణ లేకుండా, కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకున్న యితర ప్రజా స్వామిక పక్షాల అభ్యర్థులందరి విజయానికి ఏకోన్ముఖంగా కలసి కృషి చేయాలని కాంగ్రెస్ కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపాలనీ ఉద్బోధించారు

కేరళ పర్యటన సందర్భంలో జరిగిన ఒక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీమతి సుచేతా పై విధంగా ఉద్బోధించినట్లు కేరళ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ముస్తఫా నేడిక్కడ తెల్పారు.

వివిధ నియోజక వర్గాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం ఎలా జరుగుతున్నదీ పరిశీలించడానికి శ్రీమతి సుచేతా కేరళలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో కేరళ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ముస్తఫా, అఖిల భారత కాంగ్రెస్ ఆఫీసు శాశ్వత కార్యదర్శి శ్రీ పి. చక్రవర్తిగారలు ఆమె వెంట వున్నారు.

యూరప్, ఆసియా కార్మికోద్యమాల తారతమ్యం
శ్రీ రాధాకిషన్ వివరణ

వరంగల్, అక్టోబర్ 19

ఆసియా, ఐరోపాదేశాల కార్మికోద్యమాలకు, అమెరికా కార్మికోద్యమానికి చాలా తారతమ్యం ఉందని ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి. రాధాకిషన్ నేడిక్కడ ఆయన గౌరవార్థం జరిగిన సన్మాన సభలో అన్నారు.

అమెరికా, యూరప్ దేశాల కార్మికోద్యమాల స్వరూప, స్వభావాలు, చరిత్ర, పోకడలు తెలుసుకోనేందుకై, ఐదు నెలలు ఆయాదేశాలలో తిరిగి వచ్చిన శ్రీ రాధాకిషన్ సన్మానించేందుకు శ్రీ యం. నరసింహారావు అధ్యక్షతన జిల్లా మజ్దూర్ సంఘంవారు సభ ఏర్పాటు చేశారు. నగరంలోని పదకొండు కార్మిక సంఘాలు, వైజ్ఞానిక సంఘాల తరఫున శ్రీ రాధాకిషన్ స్వాగత పత్రాలిచ్చారు.

తమ పర్యటనాను భవాలను వివరించిన తర్వాత అమెరికన్ కార్మికులను గురించి చెబుతూ, ప్రపంచంలో ఏదేశంలోనూ అనుభవించని సౌకర్యాలు అమెరికా కార్మికులు పొందుతున్నారనీ, కార్మికులు, యజమానుల మధ్య వుండే తారతమ్యాన్ని యింకా కుదిరించడానికి అక్కడి కార్మికులు కృషి చేస్తున్నారనీ శ్రీ రాధాకిషన్ అన్నారు.

సభలో చెయిర్మన్ కామయ్య, నగర కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ మూర్తి, యస్. బి, గిరి, మహాదేవ్ సింగ్ గారలు రాధాకిషన్‌గారి కార్మిక సేవను కొనియాడుతూ ప్రసంగించారు

ఇండియా-ఫ్రాన్స్ వాణిజ్యాభివృద్ధి ఒడంబడిక

పారిస్, అక్టోబర్ 19

ఇండియా, ఫ్రాన్సు దేశాల మధ్య వాణిజ్యాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఉభయదేశాల మధ్య ఒడంబడిక కుదిరినట్లు భారత విదేశ వాణిజ్యపు డైరెక్టర్ జనరల్ శ్రీ కె.బి. లాల్ నేడిక్కడ వెల్లడించారు. శ్రీ లాల్ నాయకత్వాన భారత ఆర్థిక సంఘం ఫ్రాన్సులో పర్యటిస్తున్నది.

ఈ ఒడంబడికవల్ల ఉభయదేశాల ప్రతినిధులతో ఒక సలహా సంఘం నిర్మించబడుతుందనీ, ఈ సంఘం వాణిజ్యాభివృద్ధికి అవరోధంగా ఉన్న సమస్యలను పరిశీలిస్తుందనీ ఆయన అన్నారు. ఈ సంవత్సరం భారత దేశంలో ఫ్రాన్సు ఎక్కువగా సరకులను కొంటేనే ఫ్రాన్సు నుంచి ఎక్కువ సరకులను తాముకొనడానికి అవకాశం ఉంటుందని శ్రీ లాల్ అన్నారు.

ఉభయదేశాల మధ్య జరిగిన ఒడంబడిక వివరాలు రేపు ప్రకటింప బడతాయి.

పశ్చిమ బెంగాల్ వరద బాధితులకు అమెరికా సహాయం

వాషింగ్టన్, అక్టోబర్ 19

అమెరికా నౌకాదళాధికారి శ్రీ జాన్ ఎస్. మెక్కైన్ 5 వేల డాలర్లు ఖరీదు చేసే మందుసామగ్రిని తీసుకొని 21 వ తేదీన వచ్చిమ బెంగాల్ వెడుతున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

ప్రధాని నెహ్రూ విజ్ఞప్తిని పురస్కరించుకొని న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం పశ్చిమ బెంగాల్ వరద బాధితుల సహాయార్థం 25 వేల రూపాయల విరాళం ఇచ్చినది.

మూడవ ప్రణాళికలో చౌకగా రేడియోలు
కేంద్ర మంత్రి శ్రీ షా ప్రకటన

పూనా, అక్టోబర్ 19

మూడవ ప్రణాళికా కాలంలో చౌకగా సుమారు నూరు, నూటయాభై రూపాయలలో రేడియోలను ఉత్పత్తి చేసే అవకాశాలున్నాయని పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ వెల్లడించారు. ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలను తీసుకుంటున్నదన్న విషయంకూడా ఆయన అన్నారు.

ఇప్పటికు 15 మైళ్ళ దూరంలోఉన్నలో పద్ద రేడియో కర్మాగారం భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

చౌకగా రేడియోలను ఉత్పత్తి చేసే విషయాలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం తన నివేదికను త్వరలో సమర్పించ గలదని ఆయన అన్నారు.

పారిశ్రామిక పరికరాలలో స్వయం సమృద్ధి

వివిధ పరిశ్రమలలో తాము ఉత్పత్తి చేసే వస్తువులకు అవసరమైన పరికరాలను పూర్తిగా దేశంలోనే తయారు చేసుకోవాలనీ, ఈ పరికరాలపై విదేశాలపై ఆధార పడడం 2 సంవత్సరాలలోగా మానివేయాలనీ కేంద్ర పరిశ్రమలశాఖ స్టేట్ మంత్రి శ్రీమనూభాయ్ షా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

వివిధ పరిశ్రమలకు కావలసిన పరికరాలలో నూటికి 70 వంతులు భారత దేశంలోనే తయారవుతున్నాయనీ మిగిలిన 30 వంతుల పరికరాలను దిగుమతి చేసుకోడానికిగాను 8 కోట్లు రూపాయలు విదేశ ద్రవ్యం ఖర్చవుతున్నదనీ ఆయన అన్నారు.

భారీ పరిశ్రమలకు అవసరమైన వివిధ పరికరాలను పబ్లిక్ రంగంలో ఉత్పత్తి చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంటున్నదని కూడా ఆయన అన్నారు. అయితే ఈ విషయంలో వ్యక్తి స్వామ్య రంగం కూడా ప్రభుత్వంతో సహకరించాలనీ, ఈ రెండు రంగాలు పరస్పర సహకార దృష్టితో పని చేసినప్పుడే పారిశ్రామికాభివృద్ధి సాధించ వచ్చనీ ఆయన అన్నారు.

విదేశీ, స్వదేశీ వాణిజ్య సంస్థల మధ్య విచక్షణ చూపరాదన్నదే భారత ప్రభుత్వ విధానమనీ, ఈ విధానం వల్లనే పారిశ్రామిక రంగంలో అన్ని దేశాల సహకారాన్ని భారత ప్రభుత్వం పొందగలుగుతున్నదనీ శ్రీ షా అన్నారు. పారిశ్రామికాభివృద్ధికై అన్ని దేశాల సహాయ సహకారాలను స్వీకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. వివిధ ప్రాంతాలు పారిశ్రామికంగా సమాజాభివృద్ధిని పొందాలన్నదే భారత ప్రభుత్వ విధానమనీ, పెద్దపెద్ద పరిశ్రమలకు అనుబంధంగా ఉండే మధ్యరకం పరిశ్రమలను ఇతోధికంగా స్థాపించడం అవసరమనీ ఆయన అన్నారు.

సిర్పూర్ మిల్స్ కార్మిక వివాదం
సామరస్య పరిష్కారానికి కృషి

హైద్రాబాద్, అక్టోబర్ 19

సిర్పూర్ పేపరు మిల్లు, సిర్సిల్కు ఫ్యాక్టరీల, కార్మికుల వివాదాలు సమరసంగా పరిష్కరించే ఉద్దేశంతో ఈ సాయంత్రం ముఖ్య మంత్రి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో ఉభయ పక్షాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య కూడా పాల్గొన్నారు. యజమానుల తరఫున శ్రీ కే. పి. సింగ్, కే. యల్. భండారీ గారలు, కార్మికుల తరఫున రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి, కార్యదర్శి శ్రీ యం. ఏ. రషీద్ గారలు ఈ సమాలోచనలలో పాల్గొన్నారు.

ఇవాళ జరిగిన సంభాషణల దృష్ట్యా తిరిగి సంప్రదింపులు జరిపి, వివాద పరిష్కారానికి కార్మిక మంత్రి అవసర చర్యలు తీసుకోవాలని కొన్న తర్వాత సమావేశం వాయిదా పడింది.

ఇండియాకు జనర

ఆంధ్ర ప్రదేశ్
హైద్రాబాద్
యొక్క అనేక
మంత్రులు, కార్యదర్శులు, జడ్జీలు, మొహతెమీములు, సెషన్స్ జడ్జీలు, కమీషనర్లు, కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, మున్సిఫ్‌లు, మేజిస్ట్రేట్‌లు, కమాండెంట్లు, సివిల్ సర్జన్లు, కంటిసర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు, యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్లు, కాలేజీ ప్రొఫెసరులు మరియు విద్యార్థులే.
కాక
దేశపు వ్యాపార వృత్తిగలవారు, మరి ఇతరులు కూడా.
డాక్టర్
ఎస్. ఎమ్. లుఖ్మాన్
(కంటి చికిత్సా ప్రవీణులు)
యొక్క లాభకరసేవ, అనుభవములను వ్రశంసించినారు. మీరును మీ కంటియొక్క అశక్తతను పరీక్షించుకొనుటకు పై డాక్టర్ గారి సలహా పొందుటకు ఈ క్రింది అడ్రసుకు వచ్చి సంప్రదించగలరు:
మేనేజర్ షోరూం కార్ఖానా
హెడ్డాఫీస్
జనతా ఆప్టిక్యన్స్
టెలిఫోన్ నెం: 5141
మురళీధర్ బాగ్ లైన్,
నిజాంసాహీ రోడ్,
బర్మా షెల్ పెట్రోల్ పంపు ఎదుట
బ్రాంచి ఆఫీసు-పాత షోరూం
సుల్తాన్‌బజార్
ఫోన్ నెం: 5277
హైద్రాబాద్ (ద)

54వ సంయుక్త రోజు!
అనుపమ్ చిత్రవారి
సంతోషం
అమరుచిత్ర
హైదరాబాద్ శ్రీ సుందరాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30.
(Trupix) - కవితా పిక్చర్స్ రిలీజ్ -

6 వ సంయుక్త వారం!
రాజ్‌కమల్ కళామందిర్ వారి
Its Rainbow!
నవ్ రంగ్
(టెక్నికలర్)
సంధ్య, మహీపాల్, వందన, ఆగా
దర్శకత్వం: వి. శాంతారామ్
సంగీతం: సి. రామచంద్ర
ప్రభాత్
హైద్రాబాద్
ప్యారడైజ్
సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-15, 9-30
-ది అలంకార్ చిత్ర (ప్ర.) లి. రిలీజ్-
(Nima)

4వ దిగ్విజయ సంయుక్త వారం!
గురుదత్ వారి భారత దేశపు ప్రప్రథమ సినీమా స్కోప్ చిత్రం....
కాగజ్ కె ఫూల్
వహీదా రెహమాన్, గురుదత్, జేబీనాజ్, జానీవాకర్, మీనూముంతాజ్.
అశోక్-హైదరాబాద్ మనోహర్-సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30.
రెండు థియేటర్లలో సినీమా స్కోప్ లెన్సు, స్క్రీన్ ఏర్పాట్లు చేయబడినవి
(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్—

ఆలిండియా రేడియో కర్ణాటక సంగీత సమ్మేళనం

కార్యక్రమ వివరాలు

మద్రాసు, అక్టోబర్ 18

కర్ణాటక సంగీతంలో ఆకాశవాణి నిర్వహిస్తున్న ఆరవ రేడియో సంగీత సమ్మేళనాన్ని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ యీ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బాలల చలన చిత్ర ప్రదర్శన మందిరంలో ప్రారంభిస్తారు.

హిందూస్థానీ సంగీతంలో నిర్వహించే రేడియో సంగీత సమ్మేళనానికి అక్టోబర్ 24 న ఢిల్లీలో రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తారు.

మద్రాసులో యీ సంగీత సమ్మేళనానికి ప్రారంభోత్సవం జరిగిన తర్వాత షేక్ చిన్న మౌలిసాహెబ్ బృందం నాగస్వర కచ్చేరీ జరుగుతుంది. అంతకు ముందు క్వీన్ మేరీస్ కళాశాలకు చెందిన బృందం ప్రార్థన గీతం పాడతారు. ఈ పదాని రేడియో సంగీత పోటీలో బృందగానానికి పై బృందం మొదటి బహుమతిని గెల్చుకున్నది.

రేడియో సంగీత సమ్మేళనం యీ నెల 25 నుంచి 31 వరకూ ఒక వారం రోజుల పాటు జరుగుతుంది. దక్షిణ భారత దేశానికి చెందిన అనేక ప్రముఖ సంగీత విద్వాంసుల కచ్చేరీలుంటాయి. మద్రాసులో జరిగే యీ కచ్చేరీలలో ఎక్కువ భాగం బాలల చలన చిత్ర ప్రదర్శన మందిరంలో ఆహ్వానితుల సమక్షంలో నిర్వహిస్తారు. హైద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, తిరుచ్చి కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక కచ్చేరీలను మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది.

మద్రాసులో ఆహ్వానితుల సమక్షంలో జరిగే కచ్చేరీలలో యీ క్రిందివి ఉన్నాయి. అక్టోబర్ 26 వ తేదీ రాత్రి 9-30 గంటలకు శ్రీమతి డి.కె. పట్టమ్మాళ్, అక్టోబర్ 27 వ తేదీ రాత్రి 7-30 గంటలకు శ్రీ మధురమణీ అయ్యర్, అక్టోబర్ 28వ తేదీ రాత్రి 7-30 గంటలకు టి. బృంద, టి ముక్త అక్టోబర్ 30 రాత్రి 8 గంటలకు శ్రీ ఆర్.కె. శ్రీకంఠన్, అక్టోబర్ 30 వ తేదీ ఉదయం 8-15 గంటలకు రాగం, తానం, పల్లవి. శ్రీ రామ్నాడ్ కృష్ణన్ అక్టోబర్ 31 వ తేదీ రాత్రి 7-30 గంటలకు లలిత సంగీతం, టి.ఎస్. భగవతి. ఎ.పి మల్లిక్, ఎ. నిత్యకళ, యం.ఎస్. పద్మ, టి.కె. రాధ, టి.కె. రామచంద్రన్, పి. సుశీల, టి. యం. తంగప్ప.

మద్రాసులో జరిగే కచ్చేరీలలో వయొలిన్ పక్కవాయిద్యాలు వాయించే వారిలో మైసూరు టి. చౌడయ్య, కోయంబత్తూరు బి. దక్షిణామూర్తి, టి. అభిరామ సుందరి, లాల్‌గుడి జయరామన్, మయూరం గోపాలకృష్ణ, తంజావూరు దొరైరాజ పిళ్లై ప్రముఖులు పాల్‌ఘాట్ మణి అయ్యర్, పళని సుబ్రమణ్య పిళ్లై, గురువాయూర్ దొరై, తిరుచి శంకరన్, పాలఘాట్ కుంజుమణి మృదంగం, పక్క వాయిద్యమూ, ఉమయాలపురం కోదండరామ అయ్యర్, ఆలంగుడి రామ చంద్రన్, ఆర్. ఎస్. కృష్ణమూర్తి రావు ప్రభృతులు ఘటం వాయిస్తారు.

ఈ సందర్భంలో ఇతర కేంద్రాల నుంచి జరిగే రిలేలలో ఇటీవల జరిగిన రేడియో సంగీత పోటీలో గెలుపొందిన వారి కచ్చేరీ అక్టోబర్ 25 రాత్రి 9-30 గంటలకు ఢిల్లీ నుంచి జరుగుతుంది, దానిని మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది. అక్టోబర్ 29 రాత్రి 8-30 గంటలకు సంగీత గోష్ఠి ప్రారంభోపన్యాసాల సంగ్రహ విశేషాలతో కూడిన రేడియో శ్రవణిక ప్రసారమౌతుంది.

విజయవాడ, హైద్రాబాద్

విజయవాడ కేంద్రం నుంచి అక్టోబర్ 28 రాత్రి 9-30 గంటలకు శ్రీ టి. ఎస్. స్వామినాథపిళ్లై, పిల్లనగ్రోవి కచ్చేరీ, అక్టోబర్ 30 వ తేదీ రాత్రి 9-30 గంటలకు పాలఘాట్ కె. వి. నారాయణ స్వామి గాత్ర కచ్చేరీ, అక్టోబర్ 31 వ తేదీ రాత్రి 8-15 గంటలకు శ్రీ వాసా కృష్ణమూర్తి వీణ కచ్చేరీ మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది.

హైద్రాబాద్ కేంద్రం నుంచి అక్టోబర్ 29 రాత్రి 7-30 గంటలకు ప్రసారమయ్యే యస్. బాలచందర్ వీణ కచ్చేరీ, అక్టోబర్ 31 వ తేదీ రాత్రి 9-30 గంటలకు శ్రీ బాలమురళీకృష్ణ గాత్ర కచ్చేరీ కూడా మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది.

ఇతర కేంద్రాల నుంచి

బెంగుళూరు కేంద్రం నుంచి అక్టోబర్ 26 వ తేదీ రాత్రి 7-30 గంటలకు ప్రసారమయ్యే శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు వయొలిన్ కచ్చేరీ అక్టోబర్ 29 వ తేదీ రాత్రి 9-30 గంటలకు జరిగే శ్రీ ఎం.ఎల్. వసంతకుమారి గాత్ర కచ్చేరీ, అక్టోబర్ 31 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారమయ్యే యం. డి. రామనాథన్ గాత్ర కచ్చేరీలు కూడా మద్రాసు కేంద్రం రిలే చేస్తుంది.

తిరుచ్చి కేంద్రం నుంచి ప్రసారమై మద్రాసు కేంద్రం రిలే చేసే కచ్చేరీలలో యీ క్రిందివి ముఖ్యమైనవి: - అక్టోబర్ 25 రాత్రి 7-30 గంటలకు అలత్తూర్ సోదరుల గాత్ర కచ్చేరీ, అక్టోబర్ 27 రాత్రి 9-30 గంటలకు శ్రీ ఎం.ఎం. దండపాణి దేశికర్ గాత్ర కచ్చేరీ, అక్టోబరు 30 మధ్యాహ్నం 3 గంటలకు అంబల పూజా సోదరుల నాగస్వర కచ్చేరీ, అక్టోబర్ 31 రాత్రి 8-15 గంటలకు తిరువయ్యా మడి అన్నాస్వామి భాగవతార్ కథా కాలక్షేపం.

అమెరికాలో ఉక్కు కార్మికుల సమ్మె

విరమణ ఉత్తర్వుల కోసం కోర్టుకు ఐసెన్‌హోవర్ విజ్ఞప్తి

వాషింగ్‌టన్, అక్టోబర్ 19

గత పథ్నాలుగు వారాలుగా జరుగుతున్న అమెరికన్ ఉక్కు కార్మికుల సమ్మె విరమణ ఉత్తర్వు లిప్పించవలసిందిగా పిట్సు బర్గు జిల్లా కోర్టును కోరటానికి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిర్ణయించారు.

"లాఫ్ట్-హార్టీ" చట్టం ప్రకారం, ఏదైనా ఒక పరిశ్రమలో సమ్మె జరుగుతుండగా, జాతీయ అవసరాల దృష్ట్యా 80 రోజుల వరకు సమ్మెను రద్దు చేయమని కోర్టు వారిని కోరే అధికారం అధ్యక్షునకు ఉంది.

గత 14 వారాలుగా జరుగుతున్న ఈ సమ్మె వల్ల 90 శాతం ఉక్కు పరిశ్రమ మూతపడిపోయింది. కాబట్టి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ జాతీయ అత్యవసరస్థితి దృష్ట్యా సమ్మెను రద్దు చేయవలసిందిగా కోర్టును కోరక తప్పిందికాదు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ యీ సందర్భంగా చేసిన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"సమ్మెను రద్దు చేయమని కోరవలసి వచ్చిన ఈరోజు అమెరికా జాతికి చాలా విచారకమైన దినం. స్వేచ్ఛగా, సమష్టిగా చర్చించుకొని సమస్యలు పరిష్కరించుకొనే ప్రయత్నం విఫలమైంది. విషయ పరిశీలక సంఘం కృషి కూడా విఫలమై పోయింది. జాతీయావసరాల దృష్ట్యా ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తులు నిల్చిపోరాదు. అమెరికా జాతి అంతటి అవసరాల దృష్ట్యా, అమలులో ఉన్న చట్టాల క్రింద కోర్టు ఉత్తర్వు ద్వారా సమ్మె రద్దు పరచమని నేను కోరక తప్పటం లేదు.

పిట్సుబర్గు జిల్లా కోర్టులో రేపు ఇంజక్షన్ పిటిషన్ దాఖలు చేసి, ప్రభుత్వ వాదాన్ని కోర్టువారికి వినిపించటానికి ఫెడరల్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

సమ్మె నివారణ ప్రయత్నాలకై ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చే జార్జి షెల్డర్ అధ్యక్షతన నియమింపడిన విషయ పరిశీలక సంఘంవారు 17వ తేదీ రాత్రి కార్మిక, యజమాన ప్రతినిధి వర్గాలతో సుదీర్ఘమైన చర్చలు, సంప్రదింపులు జరిపారు. అవసరమైతే తెల్లవార్లూ కూర్చొనైనా రాజీకుదర్చాలని చాలా ప్రయత్నం చేశారు. కాని వారి కృషి ఫలించ లేదు. అందువల్ల రాజీ కుదరలేదనీ, ఇక లాంఛట్టం ప్రకారం కోర్టు ఉత్తర్వులు కోరవలసి ఉంటుందనీ విషయ పరిశీలక సంఘం వారు అధ్యక్షునకు నివేదించారు. వారి నివేదికానుసారం అధ్యక్షులు కోర్టును కోరవలసి వచ్చిన తప్పనిసరి చర్యకు గడగారు.

కోర్టు ఉత్తర్వు వస్తేనే తప్ప సమ్మె చేస్తున్న 5 లక్షల మంది ఉక్కు పని వారలు పనులలోకి వెళ్ళటం జరగదు.

బ్యాంకింగ్ పరిశ్రమ వివాదాల పరిష్కారం

ముఖాముఖి చర్చలు అవసరమని శ్రీ ప్రభాత్‌కార్ ప్రకటన

కోయంబత్తూర్, అక్టోబర్ 19

బ్యాంకింగ్ పరిశ్రమలో యాజమానులకు, కార్మికులకు మధ్య వివాదాన్ని ముఖాముఖి చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనీ, అలా సాధ్యం కాని పక్షంలో మధ్యవర్తి పరిష్కారానికి వదలివేయాలనీ అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాత్‌కార్ నేడు ఇక్కడ అన్నారు.

ఇదివరకు జరిగిన అనుభవాల దృష్ట్యా వివాదాలను నేషనల్ ట్రిబ్యునల్‌కు అప్పగించటం మంచిది కాదని ఆయన అన్నారు.

జీవన వ్యయం పెరిగినదృష్ట్యా కరువు భత్యాన్ని తగ్గించే ప్రయత్నాన్ని విరమించాలని యజమానులకు ఆయన విజ్ఞప్తి చేసారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం

యథారీతి కొనసాగ గలదట

లాహోర్, అక్టోబర్ 19

ఆసియా ప్రాంతపు రక్షణ, భద్రతల విషయంలో పాకిస్తాన్ ప్రధాన పాత్ర వహించవలసి ఉంటుంది కనుక ఆదేశానికి అమెరికా ఇతోధిక సహాయాన్ని చేయగలదని పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి కాంట్రీ నేడు లాహోర్‌లో విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

లాహోర్‌లోని అమెరికా సమాచార కేంద్రంలో జరిగిన ఈ గోష్ఠికి విదేశీ విలేఖరు లెవ్వరూ ఆహ్వానింపబడలేదు. గత ఆగస్టులో పాకిస్తాన్ రాయబారి పదవిని స్వీకరించిన తరువాత ఆయన లాహోర్‌ను మొదటిసారిగా సందర్శించారు.

అమెరికా సహాయాన్ని భారీఎత్తున పొందుతున్న దేశాలలో పాకిస్తాన్ ఒకటనీ, ఈ రెండు దేశాల సాన్నిహిత్యం ఆర్థిక రంగంలోనేకాక అనేక ఇతర రంగాలకు కూడా విస్తరించి ఉన్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో వివిధరంగాలలో సాధించబడిన అభివృద్ధి తనసుఎంతో ముగ్ధుణ్ణి చేసిందనీ, పాకిస్తాన్ అభివృద్ధిని గురించి తమ అంచనాలను ఆదేశం అధిగమించిపోయిందనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ రాజధాని మారినా తమ రాయబార కార్యాలయం కరాచీ నుంచే కొంత కాలం వరకుపనిచేస్తుందనీ అయితే తమ ఉద్యోగులను కొంత మందిని ముర్రీలో ఉంచగలమనీ ఆయన అన్నారు.

జవుళి పరిశ్రమకు సాంకేతిక పదజాలం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

జవుళి పరిశ్రమకు సంబంధించిన ప్రమాణీకరమైన రెండు పదాల వివరణ పట్టికలను భారత ప్రమాణీకరణ సంస్థ రూపొందించినది, వివిధ రకాల వస్త్రాల పేర్ల విషయంలో స్థానికంగా గలవేర్వేరు నిర్వచనాల వల్ల కలుగుతున్న అపార్థాలు తొలగించడానికి యీ ప్రమాణాలు తయారు చేశారు. మాయ నారతో ఉత్పత్తి చేసిన వస్త్రాలను ఒక ప్రమాణం, నూలుతో తయారైన వస్త్రాలకు వేరొక ప్రమాణం నిర్ణయించారు.

ప్రత్తి, ఉన్ని, పట్టు, జనపనార వస్త్రాలకు సంబంధించిన పదాల నిర్వచనాలతోకూడిన ప్రమాణాలు యిదివరకే జారీ చేశారు. ఆంగ్లంలో తయారు చేసిన ఆ ప్రమాణాల ప్రతులు కావలసిన న్యూఢిల్లీలోని భారత ప్రమాణీకరణ సంస్థ కార్యాలయానికి గాని, బొంబాయి, కలకత్తా, మద్రాస్ నగరాలలోని ఉప కార్యాలయాలకు గాని వ్రాయవచ్చును.

అభ్యుదయ కళాసమితి బహుమతులు

హైద్రాబాద్, అక్టోబర్ 20

అభ్యుదయ కళా సమితి వారు హైస్కూలు, కాలేజీ విద్యార్థులకు, వేర్వేరుగా 17, 18 తేదీలందు వక్తృత్వ, వ్యాసరచన, పాటలపోటీలు జరిపారు.

హైస్కూలు విద్యార్థుల వక్తృత్వ పోటీలో మొదటి మూడు బహుమతులు వరుసగా పి. సూర్యనారాయణ, కుమారి పి. యన్. బాలాంబ, కుమారి బి. విజయలక్ష్మిగారలకున్ను, పి. హృదయనాథ్, రవి ప్రభాకర్‌లకు ప్రత్యేక బహుమతులు; పాటలపోటీలో వరుసగా యం. నరసింహమూర్తి, యన్. మంగపతిరావు, యం. నారాయణ గారలకున్ను, కుమారి ఏ. సుజాత, వెంకట గోపాల్‌లకు ప్రత్యేకబహుమతులున్ను; కళాశాల విద్యార్థుల వక్తృత్వ పోటీలో వరుసగా జి. వెంకటేశ్వరావు, సి. ప్రభాకర్, జి. శ్రీనివాసరెడ్డి గారలకున్ను, కుమారి యం. రత్నమణి, శ్రీ రామారావులకు ప్రత్యేక బహుమతులున్ను యివ్వడానికి నిర్ణయించారు.

ఈ బహుమతులన్నీ నవంబర్ 30వ తేదీన జరిగే గురజాడ జయంత్యుత్సవం సందర్భంలో యిస్తారు.

సమితి సమాచార శాఖ కార్య కలాపాలు

శ్రీ వెంకట్రామన్ విమర్శ

న్యూయార్కు, అక్టోబర్ 19

సమితి వివిధ దేశాలలో నిర్వహిస్తున్న సమాచార కార్యకలాపాలను నిర్వహించడానికి అధికారులను నియమించే సందర్భంలో వెనుకబడిన దేశాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ఐక్యరాజ్య సమితి పాలనా సంఘ సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ ఆర్. వెంకట్రామన్ వివరించారు.

జెనీవా, వాషింగ్టన్ నగరాలకు ప్రచార శాఖాధికారులను పంపాలని చేయబడిన నిర్ణయ సందర్భంలో ఈయన ఈ విధంగా అన్నారు. సమితి వివిధ విభాగాలలోనూ, సమాచార విభాగంలోనూ అధికారులను పరస్పరం మార్చే సందర్భంలో కొత్త వారికి స్థానం ఇవ్వాలన్న సూచన పరిగణింప బడనందుకు ఆయన అధిక్షేపించారు.

కేరళ కమ్యూనిస్టు పార్టీ కమిటీ సమావేశం

త్రివేంద్రం, అక్టోబర్ 19

కమ్యూనిస్టు పార్టీ కేరళ రాష్ట్ర సంఘం వచ్చే నవంబర్ 2వ తేదీ ఎర్నాకుళంలో సమావేశ మౌతుంది.

స్వతంత్ర అభ్యర్థులను నిర్ణయించటం, ఎన్నికల ప్రణాళిక మొదలైన విషయాలపై సమావేశం చర్చ జరుపుతుంది.

ఎన్నికల ప్రణాళికా రచనకు గాను నియమించిన ఉపసంఘం నివేదికను సమావేశంలో సమర్పించ గలదని పార్టీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ వెల్లడించారు.

శ్రీమద్రామాయణ కల్ప వృక్ష కావ్య పఠనం

హైద్రాబాద్, అక్టోబర్ 19

కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ రాసి రచించిన శ్రీమద్రామాయణ కల్పవృక్ష కావ్య పఠనం అక్టోబర్ 24,25 తేదీలలో ఉస్మానియా మహిళా కళాశాల దర్బార్ హాల్‌లో (రెసిడెన్సీ కోఠి) గావిస్తారు.

24వ తేదీ సాయంత్రం 5-30 లకు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు అధ్యక్షతన మొదటి సమావేశము, 25వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ నాయని సుబ్బారావు అధ్యక్షతన రెండవ సమావేశము, ఆ సాయంత్రం 5-30 లకు శ్రీ ఖండవల్లి లక్ష్మీ నిరంజనం అధ్యక్షతన తృతీయ సమావేశము జరుగుతాయి. ఉస్మానియా ఆర్ట్సు కామర్స్ కళాశాల తెలుగు సారస్వత సమితి వారు ఈ కావ్య పఠన కార్యక్రమాలేర్పాటు చేశారు.

మెదక్ జిల్లాలో కొత్త రోడ్ల నిర్మాణం

సంగారెడ్డి, అక్టోబర్ 19

సంగారెడ్డి తాలూకాలో 29 వేల ఖర్చుతో అమీన్‌పూర్ గ్రామానికి, సిద్ధిపేట తాలూకాలో 26 వేలు ఖర్చుతో చిన్న గుండపల్లి గ్రామానికి రోడ్లు నిర్మించటానికి కేంద్ర ప్రభుత్వం రెండు స్కీములు మంజూరు చేసింది.

ఈ ఖర్చులో మూడవ వంతు స్థానిక ప్రజలు విరాళంగా యిస్తారు.

న్యూఢిల్లీకి శ్రీ బాక్రీ ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 19

మొరాకో నేషనల్ కన్‌స్టిట్యూటివ్ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు శ్రీ మెహ్దీ చెన్ బాక్రా నేడు సతీసమేతంగా ఇక్కడకు వచ్చారు. భారత ప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆయన వచ్చారు.

మధ్య తరగతి ప్రజలకు "సెలవు విడిది"

అహమ్మద్‌నగర్, అక్టోబర్ 19

అహమ్మద్‌నగర్ జిల్లాలోని థందార్ దారా వద్ద మధ్య తరగతి ప్రజల కోసం నిర్మించిన "సెలవు విడిది"కి బొంబాయి ముఖ్య మంత్రి శ్రీ ఛవాన్ ప్రారంభోత్సవం చేసారు.

తక్కువ ఆదాయం వచ్చే ప్రజలు విశ్రాంతిగా కాలం గడపటానికి ఈ విడిది ఉపయోగిస్తుంది.

బాలల అభివృద్ధికి ఇతోధిక కృషి

సమితి సాంఘిక శాఖ తీర్మానం

న్యూయార్క్, అక్టోబర్ 19

బాలలఅభివృద్ధికి వలయునంత ఎక్కువ కృషి జరగాలని ఐక్యరాజ్యసమితి సాంఘిక సంఘం నేడిక్కడ తీర్మానించింది. బాలల హక్కులు అన్న పేరుతో పది సూత్రాలు గల ప్రణాళికను ఈ సంఘం ఆమోదించింది. ఆర్థిక భద్రత, ఆప్యాయతలు గల వాతావరణంలో బాలలు జీవించ వలసిన ఆవశ్యకత ఉందని గూడా ప్రణాళికలో పేర్కొనబడింది.

మానసికంగానూ, సాంఘికంగానూ వెనుకబడిన బాలల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ, జాతి, మత విచక్షణ విధానాలకు పిల్లలు గురికాకుండా చూడాలనీ, పిల్లలలో ప్రపంచ సౌభ్రాతృత్వాన్ని, చేసహవాసాన్ని, కార్యదీక్షనూ పెంపొందించే వాతావరణం సృష్టించాలనీ ఈ సూత్రాల లక్ష్యం.

ఆకాశవాణి
గురువారం, అక్టోబర్ 22, 1959
హైద్రాబాద్ [ఎ]
405.4 మీ (740 కిలోసై)
ఉ॥ 6-40 భక్తిరంజని 7-15 అవిలేలి వెంకయ్య: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ.
మ॥ 1-30 ఘజల్ (రికార్డులు) 2-00 శాస్త్రీయ సంగీత్ (రికార్డులు) 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-45 మాధ్యమిక పాఠశాలలకు.
సా॥ 7-30 నిమిషం తీరిక ఉంటేనా: కార్యక్రమ ప్రసంగము 7-40 విరామ సంగీతం (రికార్డులు) 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తా వాహిని 8-40 విరామ సంగీతం (రికార్డులు) 8-45 సుగమ్ సంగీత్ (స్టూ. 8) 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము, 'ఆషాఢ్ కా ఏక్ దిన్' (తెలుగు)
బి
30.86 మీ (9720 కిలోసై)
మ॥ 1-00 నాగేశ్వరీ నారాయణ్ 2-10 శాస్త్రీయ సంగీతం (రికార్డులు) 2-20 నాగేశ్వరీ నారాయణ్.
60.14 మీ (4988 కిలోసై)
సా॥ 9-15 లలిత్ సంగీత్: పాకాల సావిత్రీదేవి.
విజయవాడ
357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-40 భక్తిరంజని: తూము నరసింహదాసు కీర్తనలు 7-15 అవిలేలి వెంకయ్య: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ.
మ॥ 1-00 లలిత సంగీతం (స్టూ. 8.) 1-30 బి. ఎస్. రాజ అయ్యంగార్ (రికార్డులు) 3-30 వయొలిన్: నిలయ విద్వాంసుడు 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు.
సా॥ 7-30 నిమిషం తీరిక ఉంటేనా: కార్యక్రమ (ప్రసంగము) 7-40 రాగం, తానం, పల్లవి: 8-30 రేడియో వార్తా వాహిని 8-40 అవిలేలి వెంకయ్య: నాదస్వరం 9-15 ఫిల్మ్ సంగీతం (రికార్డులు) 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము, 'హబ్బా ఖటూన్' (తెలుగు).

సింహళంలో సెన్సార్ నిబంధనల తొలగింపు

కొలంబో, అక్టోబర్ 20

నేటి అపరాహ్నం తరువాత సింహళంలోని సెన్సారు నిబంధనలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది. ప్రభుత్వ పార్లమెంటరీ పార్టీ అత్యవసర సమావేశం ఈఉదయం పూర్తయిన అనంతరం ఈ ప్రకటన చేయబడింది.

8 వ దిగ్విజయ సంయుక్త వారం!
చందమామా ఫిల్మ్స్ వారి
సిపాయి కూతురు
(తెలుగు)
జమున, సూర్యకాంతం, రమణారెడ్డి, గుమ్మడి, బాలకృష్ణ
దర్శకత్వం: పి. చంగయ్య, బి. ఏ. సంగీతం: ఎమ్. ఎస్. రాజు
రీగల్ హైద్రాబాద్ శ్రీప్రభాత్ నిజామాబాద్
(Nima) — పూర్ణా రిలీజ్ —

14వ దిగ్విజయ సంయుక్త వారం!
రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి
శభాష్ రాముడు
ఎన్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, కాంతారావు, మాలిని, రేలంగి.
సాగర్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30.
(Nima) - రాజశ్రీ రిలీజ్ -

ది సిర్పుర్ లిమిటెడ్
సిర్పూర్-కాగజ్ నగర్ (సెంట్రల్ రైల్వే)
—: మేనేజింగ్ ఏజంట్లు :—
బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్
మామూలు సహజసిద్ధమైన సిల్కుకు ఏవిధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయిన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రం గల పరిశ్రమలో అగ్రగణ్యమైనది
సుందరమైనవి * మన్నికైనవి
తేలికైనవి * ప్రకాశవంతమైనవి
తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారు చేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ శాఖ చిట్ టెండరు ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు గాను నమోదైన పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టర్ల నుంచీ, ప్రసిద్ధ సంస్థల నుంచీ సీలు వేసిన టెండర్లు కోరబడు చున్నవి:—

క్రమ సంఖ్య.	పని పేరు	కంట్రాక్టు మొత్తం	కేటగిరీ	టెండరుతోపాటు చలాను రూపంలో ఇవ్వవలసిన బయానా మొత్తం	అమ్మకం పన్నుతో సహా టెండరు పత్రాల ఖరీదు.	పని పూర్తి చేయవలసిన గడువు.
1.	2.	3.	4.	5.	6.	7.
1.	హైద్రాబాద్ మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెన్ కొరకు 1 మరియు 3 వ నెంబరు ప్రహారీ గోడలను నిర్మించడం గ్రూపు నెం. 1.	1,09,300/-	పీస్ వర్క్ కె. 2.	2731/-	10.50	8 నెలలు
2.	హైద్రాబాద్ మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెన్ కొరకు 2వ నెంబరు ప్రహారీ గోడను నిర్మించడం గ్రూపు నెం. 2.	1,35,800/-	పీస్ వర్క్ కె. 2.	3394/-	11.50	8 నెలలు
3.	హైద్రాబాద్ మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెన్‌కి 3 వ నెంబరు ప్రహారీ గోడపై సిమెంటు కాంక్రీట్ మదురుతోసహా అలంకార ప్రాయమైన ఇనుప కటకటాలను అమర్చడం. గ్రూపు నెం. 3	1,19,000/-	పీస్ వర్క్ కె. 2.	2997/-	11.00	10 నెలలు
4.	హైద్రాబాద్ మీర్ ఆలమ్ చెరువు వద్ద నిర్మించడానికి తలపెట్టబడిన జూలాజికల్ గార్డెన్‌కి లోపల రోడ్డులు నిర్మించడం. కంకర వేయడం. గ్రూపు నెం. 4.	1,45,910/-	పీస్ వర్క్ కె. 2.	3648/-	11.75	12 నెలలు

1. టెండర్లు 19-11-59 తేదీ సాయంత్రం 3-30 గంటల వరకు స్వీకరింపబడి అదే రోజు సాయంత్రం 4 గం. లకు తెరవబడతాయి.

2. రేట్ల పట్టిక, స్పెసిఫికేషనులు మొదలగు వాటితో సహా టెండరు ఫారములు 3-11-59 వ తేదీ నుంచి 11-11-59 వ తేదీ (రెండు రోజులు కలుపుకొని) వరకు పని రోజులలో, ఆఫీసు వేళలలో పైన 6వ నెంబరు కాలములో పేర్కొనబడిన ఖరీదుకు విక్రయింప బడతాయి. ఎట్టి పరిస్థితుల్లోను యీ సొమ్ము వాపసు ఇవ్వబడదు.

3. తమ ఆదాయపు పన్ను, అమ్మకపు పన్ను, క్లియరెన్సు సర్టిఫికెట్లు పొందినట్టి కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండర్లు ఇచ్చుటకు అర్హులు.

4. స్లేన్, రీఇన్‌ఫోర్స్‌మెంటు కాంక్రీట్ కొరకు ఎం. డి. ఎస్. ఎస్., ఇండియన్ స్టాండర్డ్ కోడ్ ఆఫ్ ప్రాక్టీస్ ననుసరించి పని జరుగవలెను.

5. టెండర్లు ఇచ్చు సంస్థలు అవి లోగడ పూర్తి చేసిన పనుల జాబితాను ఇవ్వవలెను.

(సం.) టి. వీర్నాథ్ రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, ప. వ. శాఖ. హెడ్ క్వార్టర్స్ సర్కిల్.

ఆల్జీరియా సమస్యపై డిగాల్ ప్రతిపాదనలకు వ్యతిరేకత

పారిస్, అక్టోబర్ 19

ఆల్జీరియా స్వయం నిర్ణయాధికారం విషయమై జనరల్ డిగాల్ ప్రతిపాదనలు అమలు జరగకుండా కొందరు చేస్తున్న ప్రయత్నాలను భగ్నం చేయటానికి పోలీసులు నిన్న రాత్రి దేశం అంతటా పెక్కు చోట్ల శోదాలు చేసారు.

అనుమానితులైన వ్యక్తులను ప్రశ్నించటం కూడా జరిగింది.

డిగాల్ ప్రతిపాదనలు అమలు జరిగితే చివరకు ఆల్జీరియా స్వాతంత్ర్యం పొందగలదని కొందరు అతివాదులు భావిస్తున్నారు.

ఏలూరు మున్సిపాలిటీ కమ్యూనిస్టుల వైవశం

ఏలూరు, అక్టోబర్ 20

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా శ్రీ దామరాజు వెంకట్రావు ఏలూరు మున్సిపాలిటీకి ఛైయిర్మన్‌గా ఎన్నికయ్యాడు. ఆయనకు 17 ఓట్లు వచ్చాయి. వీరితో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బలభద్ర కృష్ణారావుకు 13 ఓట్లు వచ్చాయి.

ముగ్గురు ప్రముఖ కమ్యూనిస్టుల రాజీనామా

హైద్రాబాద్, అక్టోబర్ 20

గజ్వేల్ తాలూకాలో పంచాయతీ అధ్యక్షులైన ముగ్గురు ప్రముఖ కమ్యూనిస్టులు కమ్యూనిస్టు పార్టీ నుంచి రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరినట్లు ఎగువ సభ సభ్యులు శ్రీ వెంకట నరసింహాచార్యులు గారు వెల్లడించారు.

అరచేతిలో వైకుంఠం చూపించే కమ్యూనిస్టు విధానాలకు నిరసనగా తాము పార్టీ సభ్యత్వానికి రాజీనామాలు సమర్పించి నట్టు లింగారెడ్డిపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దానయ్య, వెంకటాయపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ప్రకాశ్, బ్రాహ్మణపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రాజగౌడ్ తమ రాజీనామా పత్రాలలో పేర్కొన్నారట.

త్రిపురాన్‌లో కమ్యూనిస్టు పార్టీ అగ్రనైజర్‌గా పని చేస్తున్న శ్రీ సొన్నాల మల్లారెడ్డి కూడా ఆ పార్టీ నుంచి తప్పుకొని కాంగ్రెస్‌లో చేరారు.

కార్పొరేషన్ సమావేశం

హైద్రాబాద్, అక్టోబర్ 20

హైద్రాబాద్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 21 వ తేదీ సాయంకాలం 4 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

రష్యా, భారత దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధి

మాస్కో, అక్టోబర్ 20

రష్యా, భారత దేశాల మధ్య క్రిందటి సంవత్సరం 86 కోట్ల రూపాయల మేరకు వాణిజ్యం జరిగినది.

గత ఎనిమిది సంవత్సరాలుగా వాణిజ్యం 15 రెట్లు పెరిగినది.

సోవియట్ సైన్స్ ఎకాడమీ శాఖ ప్రాచ్య విద్యాసంస్థ సభ్యుడు శ్రీ గ్రిగొరీ ప్రొఖొరోవ్ విదేశ ప్రజల స్నేహ సంఘం సమావేశంలో పై విషయాన్ని వెల్లడించారు. ఉభయదేశాల మధ్య సంబంధాలు 1921 వ సంవత్సరంలో ప్రారంభమై, ద్వితీయ సంగ్రామానంతర కాలంలో బాగా అభివృద్ధి చెందినట్టు ఆయన వివరించారు.

హైడ్రాలిక్ విద్యుచ్ఛక్తి కేంద్రాలకు, భారతీయ బొగ్గు, నూనె పరిశ్రమలకు సామగ్రిని, యంత్ర పరికరాలు, ఇనుము తప్ప ఇతర ఖనిజాలను రష్యా సరఫరా చేస్తున్నట్టు ఆయన తెలియజేసారు.

ఇందుకు బదులుగా ఇండియా తేయాకు, ఉన్ని, పొగాకు, సువాసన ద్రవ్యాలు, తదితర వస్తువులను రష్యాకు ఎగుమతి చేస్తున్నది.

భిలాయ్ కర్మాగారానికి అవసరమైన యంత్ర సామగ్రిని రష్యాలోని 400 కర్మాగారాలలో ఉత్పత్తి చేస్తున్నారు.

భారతీయ సిబ్బందికి రష్యాలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. గత సంవత్సరం 500 మంది భారతీయులకు రష్యాలో ఇనుము, ఉక్కు పరిశ్రమలకు సంబంధించి శిక్షణ ఇచ్చారు.

యంత్రాగారాలు, గని పరికరాలు, ఖనిజ యంత్రాలు మొదలైన అనేక కర్మాగారాలు ఇంకా రష్యా సహాయంతో భారతదేశంలో నిర్మించబడతాయి.

భారత దేశంలో పది లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తికి అవసరమైన యంత్ర సామగ్రిని రష్యా సరఫరా చేస్తుంది

ఇండియా – రష్యా సాంస్కృతిక సంఘం ఏర్పాటు చేసిన గోష్ఠిలో శ్రీ ప్రొఖొరోవ్ పై విషయాలను వెల్లడించారు.

అంతర్ ప్రభుత్వ నౌకా సలహా సంఘం

సమితి కార్యదర్శి చర్యపై ఇండియా విమర్శ

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 19

అంతర్ ప్రభుత్వ నౌకా సలహా సంఘంలో భారత దేశానికి ఓటుహక్కు లభించకుండా ఉండేటట్టు కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డ్ అనుసరించిన విధానం న్యాయవిరుద్ధమని నేడు ఐక్యరాజ్య సమితి న్యాయసంఘం సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ జి.ఎస్. పథక్ విమర్శించారు.

గత సంవత్సరం మార్చి నెలలో అంతర్ ప్రభుత్వ నౌకా సలహా సంఘ సమ్మేళనం జరిగినది. సమావేశం తీర్మానాల విషయమై ఇండియా సమితి కార్యదర్శికి అంగీకార పత్రాన్ని, శ్రీ హేమర్ షెల్డ్ ఇతర సభ్యత్వ దేశాలకు అంద జేసారు.

భారత నౌకా యానానికి ఏ విధంగా వైనా వర్తించే తీర్మానాలను తాము పునః పరిశీలనచేసుకోవలసి ఉంటుందనే షరతుతో ఇండియా సమ్మేళనం తీర్మానాలను ఆమోదించినది. ఇండియా ఆమోద పత్రాన్ని శ్రీ హేమర్ షెల్డ్ ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ దేశాలకు కూడా పంపారు. ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ దేశాలు భారత ప్రభుత్వ వైఖరిని ఆక్షేపించటం వల్ల ఇండియా ఓటు చేసే అవకాశం లేకుండా పోయినది.

సమితి కార్యదర్శి శ్రీ హేమర్ షెల్డ్ పట్ల భారత దేశానికి అపార గౌరవాదరాలు ఉన్నాయనీ, తాము ఆయనను విమర్శించటంలేదనీ, అయితే కార్యదర్శిగా గైకొన్న చర్య న్యాయవిరుద్ధమని స్పష్టంచేస్తున్నామనీ శ్రీ పథక్ అన్నారు.

సమాచార గ్రంథాలయం

హైద్రాబాద్, అక్టోబర్ 20

హైద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధముల శాఖ డైరెక్టరు కార్యాలయంలో ఒక గ్రంథాలయం ఉంది. ఈ గ్రంథాలయంలో అందరికీ ప్రవేశం ఉంటుంది. ఇది అన్ని పని రోజులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరచి ఉంటుంది. ఇందులో 5,400 పుస్తకాలు ఉన్నవి. ప్రతి నెలా సరాసరిగా కొత్త పుస్తకాలు తెప్పించబడుతున్నాయి. అందరూ యీ గ్రంథాలయం నుంచి ప్రయోజనం పొందగలరని ఆశించడ మవుతున్నది. ఇతర వివరాలను సమాచార పౌర సంబంధముల శాఖ లైబ్రేరియన్ నుంచి తెలుసుకోవచ్చును.

భిలాయ్ కర్మాగారం కార్మికుల స్థితిగతులు

అధికారులతో శ్రీ నందా చర్చలు

రాయపూర్, అక్టోబర్ 19

కేంద్ర ప్లానింగ్, కార్మిక శాఖల మంత్రి శ్రీ గుల్జారీ లాల్ నందా నిన్నటి దినం భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించారు.

పారిశ్రామిక కార్మిక వ్యవహారాలను గూర్చి ఆయన జనరల్ మేనేజర్‌తో సంభాషణలు జరిపారు.

ఉక్కు కర్మాగారం కార్మికుల వేతనాలు, స్థితిగతులను గూర్చి ముఖ్యంగా చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది. కర్మాగారం విస్తరణకు 50 వేల మంది కార్మికులకు వసతి సౌకర్యం మొదలైన విషయాలపై కూడా చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది.

అమెరికా ఆర్థిక సహాయం

హెచ్చుగా అమెరికా వస్తువుల కొనుగోలుకే వినియోగ పడాలట

వాషింగ్టన్, అక్టోబర్ 19

అమెరికా వారి అభివృద్ధి సహాయ నిధి నుండి అప్పులు పొందే దేశాలు, యికనుంచి పొందిన రుణంలో హెచ్చు భాగం అమెరికా వస్తువులు కొనడానికే వినియోగపడే విధంగా సహాయనిధి రూల్స్‌ను అమెరికా మారుస్తున్నది.

పరస్పర సహాయ కృషిలో యూరప్ దేశాలు తగు విధంగా కట్టుబడి వుండేందుకు యీ మార్పును ఐసెన్‌హోవర్ తలపెట్టారని పరిశీలకులంటున్నారు.

అమెరికా ప్రభుత్వ సంస్థ అయిన యీ అభివృద్ధి సహాయనిధి సంస్థ బడుగు దేశాలలో పబ్లిక్, ప్రయివేటు రంగాలలో పారిశ్రామికాభి వృద్ధికి ఆర్థిక సహాయం చేస్తుంటుంది. ఈ సారి స్థూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పడింది.

అమెరికా కాంగ్రెస్ యీ సంస్థకు మంజూరు చేసిన 140 కోట్ల డాలర్లలో యిప్పటి కప్పుడే 88.5 కోట్ల డాలర్లు సహాయానికి వివిధ దేశాలతో యీసంస్థకు ఒప్పందాలున్నాయి.

డాలర్లలోనే ఇచ్చిన అప్పులు తీర్చాలనే, అమెరికా ఎగుమతి దిగుమతుల బ్యాంకు విధానానికి వలెనే అమెరికా వస్తువుల కొనుగోలుకే మంజూరైన అప్పులో హెచ్చుభాగం ఖర్చు కావాలనే యీ పాలసీని అమెరికా ప్రెసిడెంట్ నిర్ణయించారు.

అహూజా హత్య కేసు

(1వ పేజీ తరువాయి)

ఆయన అన్నారు.

రివాల్వర్ పై వేలి ముద్రలను పరీక్షించ లేదన్న డిఫెన్స్ వాదానికి సమాధానమిస్తూ దానినినావ తన్వయింగా పోలీసుల స్వాధీనం చేశారని, దానిని మరెవరైనా ముట్టి ఉండ వచ్చునన్న సూచనలే చేయబడలేదని, అందు దానిపై వేలు ముద్రలు పరీక్షించ లేదని అన్నారు. ఇది దర్యాప్తులో లోపం అనటం కూడా ఊహా కల్పితమని ఆయన అన్నారు.

ఈ కేసువిచారణ సందర్భంలో నౌకా శాఖ నిర్వహణలో అనేక అవకతవకలు బయటపడ్డాయని, వాటిపై విచారణ జరపటం అవసరమని ప్రాసిక్యూటర్ అన్నారు. నానావతి వ్యక్తిగత ఉపయోగానికి రివాల్వర్ ఇవ్వబడింది. అలా చేయవచ్చునని ఏ నిబంధనా అనుమతి ఇవ్వటం లేదు. ఆ రివాల్వర్ హత్యకు కారణమైందని తెలిసి రిజిస్టర్లలో మార్పు చేశారు అని ఆయన అన్నారు.

తమ నాలుగు రోజుల సుదీర్ఘ వాదాన్ని ముగిస్తూ ప్రాసిక్యూటర్ నానావతి హత్యచేశాడని ప్రాసిక్యూషన్ నిస్సందేహంగా రుజువు పరచిందన్నారు.

ఆల్జీర్స్, అక్టోబర్ 19

గత 12 వ తేదీ నుంచి 18 వ తేదీలోగా ఫ్రెంచి సైనికులు 538 మంది జాతీయ వాదులను చంపటం గాని గాయప రచడం గాని జరిగినట్టు ఇక్కడ ప్రకటించారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road Hyderabad.

ప్రభుత్వ శాఖల లోని తాత్కాలిక ఉద్యోగులు

రిట్రెంచ్ చేయకుండా స్పెషల్ టెస్ట్ జరపటానికి ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాద్, అక్టోబర్ 18

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గాని, లేక ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా గాని నియమించ బడకుండా ప్రభుత్వ సెక్రటేరియట్, డైరెక్టరేట్ శాఖల లోను, జిల్లా కార్యాలయాల లోను తాత్కాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులంతా ఒక ప్రత్యేక పరీక్షకు హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది.

వ్రాతపరీక్ష రూపంలో ఉండే ఈ "స్పెషల్ టెస్టును" సర్వీస్ కమిషన్ వారు నిర్వహిస్తారు. అందులో కృతార్థులైన ఉద్యోగులను ఆయా శాఖలలో "రెగ్యులరైజ్" చేస్తారు.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమయంలో ఆంధ్ర ప్రదేశానికి కేటాయించబడి ఎన్నో యేళ్ళ సర్వీసు కలిగి ఉన్న లోయర్ డివిజన్ గుమాస్తాలు, మూడవ గ్రేడ్ గుమాస్తాలు, టైపిస్టులు, స్టెనో టైపిస్టులను రిట్రెంచ్‌చేస్తే వచ్చే ఇబ్బందులను సవరించటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

పరీక్షలు బహుశా రెండు నెలల తర్వాత నిర్వహించ బడతాయి.

1956 అక్టోబర్ 31వ తేదీకి ముందు నుంచి తాత్కాలిక ఉద్యోగాలలో ఉన్నవారు, సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ తేదీనాటికి తాత్కాలిక ఉద్యోగాలు కలిగి ఉండి, ఆనాటికి మధ్యలో "బ్రేక్" ఉన్నా లేకపోయినా మొత్తం రెండేళ్ళ సర్వీసు పూర్తి చేసినవారు మాత్రమే ఈ పరీక్షకు హాజరు కావటానికి అర్హులు.

వెంపటి గ్రామంలో గ్రంథాలయం

సూర్యాపేట, అక్టోబర్ 15

సూర్యాపేట తాలూకా, వెంపటి గ్రామంలోని అభ్యుదయ గ్రంథాలయ వార్షిక సమావేశం శ్రీ దుబ్బాక వెంకట్రామ నరసయ్య అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గానికి శ్రీ దాయం రాజారెడ్డి అధ్యక్షులుగ, శ్రీ ఆకునూరు రామారావు కార్యదర్శిగ ఎన్నికయ్యారు.

రాజధాని వార్తలు

భారతీయ రచయితల శాఖ భాగ్యనగరం శాఖ సర్వ సభ్య సమావేశం విజయ దశమినాడు జరిగింది. నూతన సంవత్సరానికి శ్రీ చంద్రమౌళి వెంకట కృష్ణ అధ్యక్షులు, కవుతా శివరామ కృష్ణ శాస్త్రి ఉపాధ్యక్షులు. జగన్ కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వార్షికోత్సవం 25 వ తేదీ సికింద్రాబాద్ మేయర్ అధ్యక్షతన శ్రీ బూరుగు మహాదేవ్ హాల్‌లో జరపటానికి తీర్మానించారు.

* * *

డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగే ప్రపంచ వ్యవసాయ సంత సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ కర్షక సమాజ్ వారు స్పెషల్ రైలు నడుపుతారట.

* * *

హనుమంతరావు కమిటీ నివేదిక ప్రకారం ఆగస్టు నుంచి డెయినేజి పని వారికి రావలసిన 19 వేల రూపాయల పెచ్చు వేతన మొత్తం పూర్తిగా కార్పొరేషన్ వారు ఇచ్చేదాకా, ఇంక్రిమెంట్ బకాయిలు తీసుకోరాదని డ్రెయినేజి ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఆదివారం సమావేశంలో తీర్మానించింది.

* * *

దక్షిణ భారత కన్యాకుబ్జ సభ వార్షిక సమావేశం శ్రీ నారాయణ ప్రసాద్ దీక్షిత్ అధ్యక్షతన సమావేశమై, పండిత భీష్మదేవ్ జీ శాస్త్రిగారిని సంఘ అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

వ్యాయామ శిక్షణలో డిప్లొమా కోర్సు

డిగ్రీగా పరిగణించాలని విజ్ఞప్తి

నాగపూర్, అక్టోబర్ 18

వ్యాయామ శిక్షణలో డిప్లొమా కోర్సును కాలేజీ డిగ్రీకోర్సుతో సమానంగా పరిగణించాలనీ, కాలేజీలలోని వ్యాయామ శిక్షకులకు లెక్చరర్ల గ్రేడు యివ్వాలనీ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారిని కోరుతూ, భారత జాతీయ వ్యాయామవిద్యా సంస్థకార్యవర్గం వారు నేడిక్కడ తీర్మానించారు.

శారీరక శిక్షణ విషయంలో జాతీయ విధానాన్ని అమలు పరుస్తూ, యీ సందర్భంలో దేశంలో నూరు కేంద్రాలలో పోటీలు జరపటానికి కమిటీ వారు తీర్మానించారు. ఆసియా వ్యాయామ సంస్థకు అనుబంధంచేసే విషయము, వ్యాయామ విద్య, శిక్షణలకు సంబంధించి పత్రికనునడిపే విషయం కూడా కార్యవర్గం ఆలోచిస్తున్నది.

శ్రీ పి. వి. జి. రాజు

(1 వ పేజీ తరువాయి)

వాన్ని గురించి తమ పార్టీలోని వారందరూ యథేచ్ఛగా ఆలోచించుకోవలసి వుంటుందన్నారు.

ప్రతిపక్షం భవిష్యత్తు

సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ విచ్ఛిత్తి అయిపోయి నందున మీరిక కాంగ్రెస్‌లో జేరుతారా అన్న ప్రశ్నకు సమాధానంగా "ప్రస్తుతానికి మేము ప్రతిపక్షంలో ఉన్నాం. భవిష్యత్తు ఊహాతీతం" అని శ్రీ వి. పి. జి. రాజు గారు అన్నారు. సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ ముక్కలై పోయి, అందులోని డెమోక్రాట్లు స్వతంత్ర పార్టీలో జేరిపోయారు కనుక మాజీ పార్టీలోని సోషలిస్టులంతా తిరిగి సోషలిస్టు పార్టీగా వ్యవహరిస్తారని శ్రీ రాజు అన్నారు. ఈ పార్టీలో కొత్తగా జేరిన ఇద్దరు ప్రజా సోషలిస్టులతో సహా సోషలిస్టు పార్టీకి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 15 మంది సభ్యులుంటారని శ్రీ రాజు చెప్పారు.

పి. ఎస్. పి. లో స్వతంత్ర పార్టీ లక్షణాలు

సోషలిస్టు సమైక్యత చాలా అవసరం. ప్రజా సోషలిస్టు పార్టీ యీ విషయంలో తొలి చర్యలు తీసుకొని వుండవలసింది కాని ఎందువల్లనో ఆ పార్టీ యింకా అందుకు పూనుకోలేదు. ప్రజా సోషలిస్టు పార్టీ నానాటికి కమ్యూనిస్టు వ్యతిరేక పంథాలో పోతున్నదేగాని, సోషలిస్టు శక్తుల కమీకరణ విషయం ఆ పార్టీ అంతగా పట్టించుకోవడం లేదు. కార్యవిధానంలో ప్రజా సోషలిస్టు పార్టీలో కొంతగా స్వతంత్ర పార్టీ సరళి కనిపిస్తున్నదని శ్రీ రాజు అన్నారు. కాంగ్రెస్‌తో కార్యాచరణ విధానాల విషయంలోనే తనకు భేదాభిప్రాయం వుందని ప్రజా సోషలిస్టు పార్టీ అన్నట్లు తామన జాలమనీ, సోషలిస్టు సమైక్యత కావాలనడంలో కాంగ్రెస్ పాలసీలు గురించి పునః పరిశీలన జరగాలని కూడా తాము వాంఛిస్తున్నట్లు శ్రీ రాజు అన్నారు.

కేవలం కార్యాచరణ విషయంలోనే భిన్నాభిప్రాయాలున్నట్లు తేలితే పాలసీల విషయంలో విభేదాలు లేకపోవడంవల్ల, అసలు విభేదాలు లేవనే తేల్పవచ్చునని శ్రీ రాజు అన్నారు.

ఆంధ్రా అసెంబ్లీలోని సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ నాయకుడుగా వుంటున్నవ్యక్తి ఆ పార్టీని వీడి స్వతంత్ర పార్టీలో చేరిపోయినందున, పార్టీ ఉప నాయకుడు శ్రీ సి నరసింహారావు అసెంబ్లీలో పార్టీ నాయకత్వం వహిస్తారని శ్రీ రాజు తెల్పారు.

అమెరికాలో చైనీస్ విలేఖరులపై నిర్బంధాలు

వాషింగ్టన్, అక్టోబర్ 19

అమెరికాలోనికి చైనా పత్రికా విలేఖరులు ప్రవేశించడానికి వీలు లేకుండా తీవ్రమైన నిర్బంధాలను అమెరికా ప్రభుత్వం విధించిందనీ, అందువల్లనే చైనా భూభాగంలో అమెరికా విలేఖరులుపర్యటించడానికై నానిరాకరించిందనీ ప్రచారం చెయ్యబడుతున్న వార్తలను స్టేట్సు శాఖ నేడు ఖండించింది. ఆరోపణను రోస్కాడ్రమ్మండ్ అనే విలేఖరి చేశాడు.

కమ్యూనిస్టు చైనా విలేఖరులు ఎవరైనా ప్రయాణానుమతి పత్రాలను మంజూరు చేయడానికి స్టేట్సు శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉందని అనేకసార్లు స్పష్టం చేయబడినట్లు, స్టేట్సు శాఖ వ్యాఖ్యాత లింకన్ వైట్ వెల్లడించారు. ఇప్పటి వరకు ఒక్క కమ్యూనిస్టు విలేఖరి కూడా ప్రయాణానుమతి పత్రాల కోసం దరఖాస్తు చెయ్యలేదని ఆయన అన్నారు. చైనాకు వెళ్ళడానికి అమెరికన్ విలేఖరులపై నిర్బంధాలున్నా 2 సంవత్సరాల క్రితం ఈ నిర్బంధాన్ని అమెరికా ప్రభుత్వం సడలించి విలేఖరుల బృందాలకు ప్రయాణానుమతి పత్రాలను ఇచ్చేది. కాని ఈ విధానానికి చైనా ప్రభుత్వం అంగీకరించలేదు.

లింగన్నపేట పౌరుల స్వయంకృషి

కరీంనగర్, అక్టోబర్ 17

నర్మల్ బ్లాకులోని లింగన్నపేట గ్రామస్తులు శ్రీ పద్మారెడ్డి నాయకత్వాన ఒకరి సహాయంపై ఆధారపడకుండా, స్వయం కృషితో పదివేల రూపాయలు ఖర్చు కాగల నాల్గుమైళ్ల కంకరి రోడ్డు వేసుకుంటున్నారు. 400 మంది గ్రామస్తులు వారం రోజులుగా నిర్విరామంగా యీ రోడ్డు నిర్మాణంలో శ్రమదానం చేస్తున్నారు.



నెలకు రూ. 24/- మాత్రమే

ఉషా రేడియోలు

సులభ వాయిదాలపైన అన్ని రకాల పాత రేడియోలు మార్చుకోవచ్చును.

జె. పి. ఎలక్ట్రానిక్స్

టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదుట

69, రాష్ట్రపతి రోడ్ : సికింద్రాబాద్ టెలిఫోన్: 6806

4వ విజయవంతమైన సంయుక్త వారం!

రెండు థియేటర్లు ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోతున్నాయి....
శ్రవణానందకరమైన సంగీతంతోను, మైమరపించే పాటలతోను నిండిన జానపద చిత్రం....

శ్రీ వెంకటరమణా ఫిలిమ్స్ వారి

బాలనాగమ్మ

దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య

అంజలీదేవి, ఎన్. టి. రామారావు, సూర్యకళ, రాజసులోచన, హేమలత, పి. యస్. ఆర్, ఎస్. వి. రంగారావు, కుటుంబరావు, మాస్టర్ సత్యం, రేలంగి,

సంగీతం : టి. వి. రాజు — మాటలు : సముద్రాల (జూ)

దీపక్ మహల్ — హైద్రాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-00, 9-30

రాజరాజేశ్వరి వరంగల్

(Nima) — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

నేడు మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రత్యేక మ్యాటినీతో బ్రహ్మాండమైన [illegible]

మూడు గంటలు మరువలేని ఆహ్లాద....దశాబ్దాలు గా ఒక్కసారి మహత్తర చిత్రాలు వెలువడుతూంటాయి...
వాటిలో ఇది ఒకటి...సాంసారిక వ్యవహారాలకు సంబంధించిన [illegible] వినోదం. సంఘాని కంతటికీ జయం చేకూర్చిన ఒక స్త్రీని గూర్చిన సాంఘిక చరిత్ర....

సుధాకర్ ఫిలిమ్స్ వారి

వచ్చిన కోడలు నచ్చింది

(తెలుగు)

★ ఎన్. టి. రామారావు
* జమున
* రేలంగి
* కన్నాంబ
* సి.ఎస్.ఆర్.
* రాజనాల
* సూర్యకాంతం
* బాల
* రీటా
* వర్మ ★

★ దర్శకత్వం : యోగానంద్ ★
మాటలు, పాటలు : ఆత్రేయ ★
సంగీతం : సుసర్ల ★

సాగర్ — హైద్రాబాద్
మినర్వా — సికింద్రాబాద్
మోహన్ — నిజామాబాద్
పూర్ణా థియేటర్ — వైజాగ్

రోజూ 3 ఆటలు : 2-30, 6-00, 9-30

తర్వాత చిత్రం : మార్కండేయ వరంగల్

(Trupix) — చమ్మియా రిలీజ్ —